ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
7
గురువారం 25 సెప్టెంబరు 2025



• అన్నపూర్ణాదేవి దర్శనం

దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో బుధవారం మూడో రోజు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఏలూరు నగరం, పలు ఆలయాల్లో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు.



పాలకొల్లులో బుధవారం జరిగిన మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.. వధూవరులు శ్రీజ, దుర్గా హరిహర సాయి పవన్‌కుమార్‌ను ఆశీర్వదించారు.

పేదల బియ్యం బొక్కేశారు

- కైకలూరులో రూ.5.47 కోట్ల రేషన్ బియ్యం పక్కదారి
- అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరిక

అప్పుడే అక్రమాలు వెలుగులోకి తెచ్చిన ఆంధ్రజ్యోతి



2021 అక్టోబరులో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాలు

కైకలూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ పాలనలో పేదల బియ్యాన్ని బొక్కేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో రూ.234 కోట్ల కుంభకోణాలకు పాల్పడినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహ ర్ బుధవారం అసెంబ్లీలో వెల్లడించారు. ఏలూరు జిల్లా కైకలూరులో రూ. 5.47 కోట్లు విలువైన రేషన్ బియ్యం పక్కదారి పట్టించినట్లు తెలిపారు. బియ్యం కంభకోణం 2021 అక్టోబరులో ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలతో వెలుగులోకి తెచ్చింది. కృష్ణా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు దాడులు చేశారు. తనిఖీకి వచ్చిన అధికారులను సైతం అక్రమార్కులు తప్పు దారి పట్టించారు. దీనిపై ఆంధ్రజ్యోతి 'గోడచాటున' శీర్షికతో కథనం ప్రచురించడంతో అధికారులు ఆ దిశగా తనిఖీలు చేశారు. 2021 అక్టోబరు 28న నిర్వహించిన తనిఖీల్లో పెద్ద కుంభకోణం ఉన్నట్లు సివిల్‌సప్లై అధికారులు గుర్తించారు. వారం రోజులుగా నిర్విరామంగా కైకలూరు, మండవల్లి సివిల్ సప్లై గోదాములలో తనిఖీలు నిర్వహించి రూ.5.47కోట్లు విలువైన బియ్యం కుంభకోణం నిర్ధారించారు. అప్పటి సివిల్ సప్లై గోదాము ఇన్‌చార్జి అధికారి బి.హంశక్కేశ్వరరావు, ప్రైవేటు ఉద్యోగి వెంకన్న (వెంకట్), కంప్యూటర్ ఆపరేటర్ శ్యాంకిశోర్‌పై పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. హంశక్కేశ్వరరావును ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మిగిలిన ఇద్దరిని కోర్టులో హాజరుపరిచారు. ఇంకా కోర్టులో కేసు కొనసాగుతూనే ఉంది. లోతుగా దర్యాప్తు చేస్తే మరింత అవినీతి బయటకు వచ్చేదని, వైసీపీ నాయకుల అండదండలతో కేసును కొద్దిమేర నీరుగార్చినట్లు విమర్శలు వచ్చాయి. ఓ పోలీసు అధికారి ఈ కేసును తప్పుదారిని పట్టించేందుకు రూ.8లక్షలు తీసుకున్నట్లు ఆ సమయంలో కైకలూరులో గుప్పుమంది. ఆ తరువాత కాలంలో కూడా అనేక ప్రాంతాల గోదాముల్లో పీడీఎస్ రైస్ పక్కదారి పట్టినట్లు విమర్శలు వచ్చాయి. అవినీతి లెక్కలపై కూటమి ప్రభుత్వం ఆరా తీయడంతో కుంభకోణంలో పెద్దలందరూ బయటపడతారని భావిస్తున్నారు. కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ చేసి పీడీ యాక్ట్‌ను అమలుచేస్తే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

స్మార్ట్ కార్డుల పంపిణీలో రాష్ట్రంలో ఏలూరు ప్రథమం

జిల్లాలో 92.25 శాతం కార్డుల పంపిణీ

ఏలూరుసిటీ, సెప్టెంబరు 24(ఆంధ్ర జ్యోతి): స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీలో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలో ఇప్పటివరకు 92.25 శాతం కార్డుల పంపిణీ చేశారు. గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు, చౌకడిపో డీలర్ల ద్వారా కార్డుల పంపిణీ చురుగ్గా సాగింది. రెండో విడతలో జిల్లాలో ఈ రైస్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి కార్డుదారుల బయోమెట్రిక్ తీసుకుని కార్డులు అందజేశారు. జిల్లాలో మొత్తం రైస్‌కార్డులు 6,14,879 కాగా 5,67,224 స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. 3,88,989 కార్డులను గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు, 1,78,235 కార్డులను చౌకడిపో డీలర్లు పంపిణీ చేశారు. ఇంకా 47,655 కార్డులు పంపిణీ చేయాల్సి ఉంది. సచివాలయ ఉద్యోగులు, చౌకడిపో డీలర్ల కృషితో త్వరితంగా స్మార్ట్ కార్డులు పంపిణీ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి ఈబి విలియమ్స్ తెలిపారు.

జిల్లాలో 3.2 మి.మీ. వర్షపాతం

ఏలూరు సిటీ, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా జిల్లాలో బుధవారం పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. గడచిన 24 గంటల్లో అత్యధికంగా బుట్టాయిగూడెం మండలంలో 21.4 మిల్లీమీటర్ల వర్షపాతం, జిల్లాలో సరాసరి వర్షపాతం 3.2 మిల్లీమీటర్లు నమోదైంది. వేలేరుపాడులో 19.6, కుక్కునూరు 13.8, జంగారెడ్డిగూడెం 7.8, భీమడోలు 6.2, కొయ్యలగూడెం 3.2, టి.నరసాపురం 3, చింతలపూడి 2.2, నూజివీడు 2.2, దెందులూరు 1.8, కామవరపుకోట 1.8, పెదపాడు 1.4, లింగపాలెం 1.2, జీలుగుమిల్లి 1.2, ఉంగుటూరు 1, నిడమర్రులో 0.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. గురువారం మరో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

వీధి వ్యాపారులకు రుణాలు

- పీఎం స్వనిధి 2.0 అమలు
- ప్రయోగాత్మకంగా తొలుత నూజివీడులో ప్రారంభం
- రూ. 2 లక్షల వరకు రుణాలు
- లోక్ కల్యాణ్ పేరిట అవగాహన కార్యక్రమాలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

వీధి వ్యాపారులకు రుణాలు ఇవ్వడం ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం, సత్వరం వివిధ పథకాల లబ్ధి పొందే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏలూరు జిల్లా నూజివీడులో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్‌భరత్ పీఎం స్వనిధి పథకంపై లోక్ కల్యాణ్ పేరిట బుధవారం అవగాహన కల్పించారు.

వీధి వ్యాపారులందరిని ఒక గొడుగు కిందికి తెచ్చి ప్రధానమంత్రి ఆత్మనిర్బర్ నిధి (పీఎం స్వనిధి)-1 పథకం గతంలో అమలుచేసి వారికి రూ.10 వేలు, రూ.20వేల చొప్పున రుణాలు అందించారు. సకాలంలో తిరిగి చెల్లించిన వ్యాపారులకు మరిన్ని రుణాలు అందించడానికి స్వనిధి-2.0 తాజాగా అమలు చేస్తున్నారు. కొత్తవారికి కూడా అవగాహన కల్పించడానికి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 24 నుంచి అక్టోబరు 2 వరకు మెప్మా అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏలూరులో 6,770, నూజివీడులో 1,995 మంది, జంగారెడ్డిగూడెంలో 1962, చింతలపూడిలో 24 మంది వీధి వ్యాపారులను గుర్తించారు.

గుర్తింపు కార్డులే కీలకం..

గతంలో వివిధ సర్వేల ద్వారా వ్యాపారులను మెప్మా అధికారులు గుర్తించారు. గ్రీన్ జోన్‌లో వ్యాపారాలు చేసే వారిని వెండర్ జోన్‌గా నిర్దేశించి గుర్తింపు కార్డులను జారీ చేశారు. ఎటువంటి పూచీకత్తు లేకుండా రుణాలను బ్యాంకర్లు అందిస్తున్నారు. 8.5 శాతం వడ్డీ వసూలు చేస్తారు. సకాలంలో రుణాలను తిరిగి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం 7 శాతం వడ్డీ రియింబర్స్ చేస్తుండడంతో వారిలో జవాబుదారీతనం పెరిగింది. రెండో విడత రుణ మొత్తం పెంచి రూ.50 వేల నుంచి రూ.లక్ష పైగా రుణాలు పొందవచ్చు. వీధి వ్యాపారులంతా రుణ సదుపాయం వినియోగించుకునేలా మెప్మా అధికారులు సహకరిస్తారు.

పలు పథకాలు వర్తింపు

వీధి వ్యాపారులుగా నమోదైన వారి కుటుంబ సభ్యులకు కూడా గుర్తింపు కార్డు ద్వారా ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన, వన్ నేషన్ వన్ రేషన్‌కార్డు, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో రిజిస్ట్రేషన్, ప్రధాన మంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి జననీ సురక్ష యోజన తదితర పథకాలు వర్తింపజేయనున్నారు.

చిన్న వ్యాపారులకు వరం..

చిన్న వ్యాపారులను ఆదుకోవడానికి కేంద్రం ఈ పథకాన్ని రూపొందించింది. పూచీకత్తు లేకుండానే రుణాలను సులభంగా పొందవచ్చు. వ్యాపారులు మెప్మా జిల్లా కార్యాలయం, మునిసిపాల్టీల్లో మెప్మా హెల్ప్‌డెస్కుల ద్వారా ప్రయో జనం పొందవచ్చు.

- పి.మాధవి, మెప్మా పీడీ



నూజివీడులో స్వనిధి ప్రారంభించి మాట్లాడుతున్న తేజ్‌భరత్

షాపు ఏర్పాటు చేసుకున్నా..



నేను తోపుడు బండిపై ఫ్యాన్సీ వస్తువులను అమ్మేదాన్ని. మెప్మా అధికారుల ప్రోత్సాహంతో తొలుత 10వేలు, తరువాత రూ.20 వేలు, రూ.50 వేలు, రూ.2 లక్షలు రుణాలు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేశాను. సకాలంలో రుణాలు తిరిగి చెల్లించడంతో రూ.5 లక్షల రుణం ఇచ్చారు. షాపును అద్దెకు తీసుకుని నిర్వహిస్తున్నాను.

- నళిని, జంగారెడ్డిగూడెం

సాఫీగా వ్యాపారాలు



పేద వ్యాపారులకు స్వనిధి రుణాలు ఎంతో ఉపయోగపడు తున్నాయి. వ్యాపార విస్తరణకు ఈ పథకం ఉపయుక్తం. కొత్త వ్యాపారులు కూడా మెప్మా కార్యాలయంలో సంప్రదించి లబ్ధిపొందాలి.

- దొర శివప్రసాద్, వీధి విక్రయదారుల సమాఖ్య అధ్యక్షుడు, ఏలూరు

అన్నపూర్ణదేవి దర్శనం

ఉమ్మడి జిల్లాలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దసరా ఉత్సవాల్లో మూడో రోజు అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించారు. ద్వారకాతిరుమలలో కుంకుళ్లమ్మ, జంగారెడ్డిగూడెంలో వాసవీ కన్యకా పరమేశ్వరి, ఏలూరు సత్రంపాడులోని సౌభాగ్యలక్ష్మీదేవి, అంబికా దేవి అమ్మవార్లు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. తాడేపల్లిగూడెంలోని శ్రీవాసవీ కన్యకా మాత, ఆచంట పార్వతి అమ్మవార్లు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. భీమవరం పట్టణంలోని మావుళ్లమ్మ, కనకదుర్గమ్మ అమ్మవార్లు గాయత్రీదేవి అలంకరణ చేశారు. కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు ధైర్యలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు.



ద్వారకాతిరుమలలో కుంకుళ్లమ్మ.. బుట్టాయగూడెం గుబ్బల మంగమ్మకు గాజుల అలంకరణ.. రాట్నాలకుంటలో అలంకరణలో రాట్నాలమ్మ



భీమవరంలో గాయత్రిదేవిగా మావుళ్లమ్మ.. కాళ్లకూరులో ధైర్యలక్ష్మీ అమ్మవారు.. తాడేపల్లిగూడెంలో వాసవీమాత



జంగారెడ్డిగూడెంలో వాసవీ కన్యకా పరమేశ్వరి.. సత్రంపాడులో సౌభాగ్యలక్ష్మీదేవి.. అంబికాదేవి అమ్మవార్లు



తాడేపల్లిగూడెం 17వ వార్డులో టీడీపీ నేత గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో విశ్వదుర్గేశ్వరి అమ్మవారిని, ఆలయాన్ని రూ.50,30,000 కరెన్సీ నోట్లతో అలంకరించారు.



భీమవరంలో గాయత్రిదేవిగా కనకదుర్గమ్మ.. ఎల్‌బీచర్లలో గంగాలమ్మ.. ఆచంట పార్వతి అమ్మవారు



పేరుపాలెంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల. బండి ముత్యాలమ్మకు పూజలు

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

నరసాపురం/మొగల్తూరు, సెప్టెంబరు24(ఆంధ్రజ్యోతి):నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే స్కిల్స్‌ను మెరుగుపర్చుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. నరసాపురం మండలం పీఎంలంక గ్రామంలో వున్న డిజిటల్ భవనాన్ని ఆయన సందర్శించి విద్యార్థులకు ఇస్తున్న శిక్షణపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడో సముద్రపు ఒడ్డున ఉన్న ఈ గ్రామానికి, ప్రజలకు ఏదో చేయాలన్న తపనతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతి క్షణం ఆలోచిస్తున్నారన్నారు. త్వరలో ఇక్కడ పిల్లలకు మెరుగైన విద్య కల్పించేందుకు మహానగరాలకు దీటుగా ఆమె క్వాలిటీ ఎడ్యుకేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం గ్రామంలో కోతకు గురవుతున్న సముద్రపు గట్టు, చేపడుతున్న పనుల్ని పరిశీలించారు. ఈ గ్రామ అభివృద్ధికి, జరుగుతున్న పనులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వ విప్ నాయకర్‌కు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి వసంతరావు, తహసీల్దార్ ఐవీవీ సత్యనారాయణ, ఖైలా వసంతరావు, పేరాల మోహన్, వాతాడి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలోపు ఆలయ నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ నిధులతో మొగల్తూరు మండలం పేరుపాలెంలో చేపట్టిన ఆలయ నిర్మాణ పనులు ఏడాదిలోపు పూర్తి చేయాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. బుధవారం మొగల్తూరు మండలానికి విచ్చేసిన ఆయన ముత్యాలపల్లి బండి ముత్యాలమ్మను దర్శించుకుని పేరుపాలెంలో నిర్మాణంలో ఉన్న చంద్రమౌళేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు, అదే ప్రాంగణంలో నిర్మించనున్న సీతారాముల ఆలయ నిర్మాణ స్థలాలను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్‌తో కలిసి పరిశీలించారు. ఆలయ నిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని అందించిన స్థల దాతలను మంత్రి అభినందించారు. సర్పంచ్ పేరుపాలెం వెంకన్న, మేళం బన్ను, చెన్నాప్రగడ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘా : డీఎంహెచ్‌వో

ఏలూరుఅర్బన్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లాలోని స్కానింగ్ సెంటర్లన్నింటిలో క్రమం తప్పకుండా పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి, నివేదికలను అందజేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పీజే అమృతం ఆదేశించారు. బుధవారం స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో గర్భస్థపిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ (పీసీపీఎన్డీటీ)చట్టం అమలుకు ఏర్పాటైన జిల్లా సలహా మండలి అధికారులు, సభ్యులు, వైద్యాధికారులు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులతో సమీక్షించారు. ఆడపిల్లల నిష్పత్తి తక్కువగావున్న గ్రామాల్లో ప్రత్యేక నిఘాపెట్టి, స్థానికులకు అవగాహన కల్పించడం ద్వారా బాలికల నిష్పత్తి పెంచాలని ఆదేశించారు. సంతాన సాఫల్య కేంద్రాల కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. డీఎస్పీ శ్రావణ్‌కుమార్, గైనకాలజిస్టు డాక్టర్ లక్ష్మీకిరణ్, పీడియాట్రిస్టు డాక్టర్ సుజాతదేవి పాల్గొన్నారు.

28న సాహితీ పట్టాభిషేక మహోత్సవం

ఏలూరు రూరల్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, ప్రపంచ తెలుగు సంస్కృతి కళావేదిక, తెలుగు రైటర్స్ అకాడమీ, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28న సాహితీ పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామని ఆ సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారథి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కవులు, సాహితీవేత్తలు, రచయితలకు ఈ సందర్భంగా సాహితీ కిరీటి అవార్డుల ప్రదానం చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక 155వ కార్యక్రమంగా నిర్వహిస్తామన్నారు. ఎంపిక చేసిన సాహితీవేత్తలకు అవార్డులు ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమానికి కళారత్న బోయి హైమావతి, సాహితీవేత్త పద్మశ్రీ, ఆచార్య కొలకులూరి ఇనాక్, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, మిస్ యూనివర్స్ ట్రాన్స్, మేకల హర్షిణి పాల్గొంటారన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శనివారపు పేట జడ్పీ పాఠశాల క్రీడాకారులు

రాష్ట్రస్థాయి పోటీలకు శనివారపుపేట జడ్పీ విద్యార్థులు

ఏలూరు రూరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 25, 26 తేదీల్లో కర్నూలులో జరిగే 8వ రాష్ట్ర ఇంటర్ డిస్ట్రిక్ట్ షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు శనివారపుపేట జడ్పీ విద్యార్థులు జె.ఆకాశసుందర్, టి.మరియజోష్, జె. శ్యాంసుందర్, జి.జాన్‌పాల్, ఎ.అరవింద్, నవీన్‌కుమార్, సి.ఎతిక్ రత్న, పి. శివరామకృష్ణ ఎంపికయ్యారు. వీరు ఏలూరు జిల్లా తరపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని హెచ్ఎం ప్రకాశరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్‌ఎంతో పాటు పీడీ పద్మలత, షూటింగ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ గణేష్, క్రీడాకారులను అభినందించారు.

ఏమిటిది స్వామీ..

ఫ్రీ బస్సులతో దేవాలయాలకు పెరగని హుండీ ఆదాయం



శ్రీవారి ఆలయ మెట్లదారిలో బుధవారం మహిళా భక్తుల సందడి



బస్టాండ్‌లో కిటకిటలాడిన భక్తులు (ఫైల్)

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉచిత బస్సు ప్రయాణాలతో పుణ్యక్షేత్రాలు పోటెత్తుతున్నాయి. కానీ వారి ద్వారా ఆలయాలకు రాబడి ఏమాత్రం పెరగలేదన్నది తేటతెల్లమౌతోంది. ఉమ్మడి జిల్లాలో క్షేత్రాలైన ద్వారకాతిరుమల, మద్ది ఆంజనేయుడి క్షేత్రం, పారిజాత గిరి, వాడపల్లి, భీమవరం మావుళ్లమ్మ, పంచారామ తదితర క్షేత్రాలు ఫ్రీబస్సు ప్రయాణాలు వచ్చిన నాటి నుంచి మహిళా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గతంలో ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రానికి శని, ఆది వారాలు మినహా మిగిలిన రోజుల్లో భక్తుల రద్దీ సాధారణంగా ఉండేది. మంగళ, శుక్రవారాలైతే మరింతగా అంటే వందల్లోనే భక్తులు ఆలయంలో కన్పించేవారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఆగస్టు 15 నుంచి ప్రారంభమైంది. ఈమేరకు మంగళ, శుక్రవారాల్లో సైతం ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. వారంతా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలకు తమస్నేహితులు, బంధువులతో కలిసి జిల్లాలు దాటి మరీ వెళ్లొస్తున్నారు. గత, ఆపై శనివారాలైతే ద్వారకాతిరుమల ఆలయానికి పురుష భక్తుల కంటే మహిళా భక్తులే ఎక్కువగా వచ్చారు. ఆలయ పరిసరాలు, బస్టాండ్ ప్రాంతాలు మహిళలతో పోటెత్తాయి. ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తే విపరీతంగా పెరగాల్సిన ఆలయ హుండీల ఆదాయం మాత్రం చిన్నబోతోంది. హుండీల సొమ్ము ఆదాయం చూస్తుంటే మహిళా భక్తుల కారణంగా ఆదాయం ఏ మాత్రం పెరగలేదు అనిపిస్తోంది. బుధవారం సైతం ఆలయం మహిళా భక్తులతో కళకళలాడింది.

హుండీల ఆదాయం ఇలా..

గత ఆగస్టు నెల 25న జరిగిన లెక్కింపులో హుండీల ఆదాయం 38 రోజులకు గాను రూ.3.61కోట్లు వచ్చింది. అంటే రోజుకు హుండీల ద్వారా స్వామికి రూ.9.50 లక్షలు వచ్చినట్లే. ఆ తరువాత ఈనెల 24న జరిగిన లెక్కింపులో 31 రోజులకు గాను రూ.2.18కోట్లు ఆదాయం లభించింది. రోజుకు హుండీల ద్వారా రూ.7.03 లక్షలు వచ్చింది. ఆగస్టు అంతా శ్రావణమాసం కావడం వివాహాలు అధికంగా జరగడంతో మూడున్నర కోట్ల రూపాయల పైబడి ఆదాయం లభించింది. ఈ సెప్టెంబరు మాసం శూన్యమాసం అయినా మహిళా భక్తులు విశేషసంఖ్యలో వచ్చారు అధిక ఆదాయం వస్తుందని అందరూ భావించారు. కానీ 31 రోజులకు రూ.2.18 కోట్లు లభించడంతో ఆదాయంపై మహిళా భక్తుల ప్రభావం కన్పించలేదు. గతేడాది 2024న ఇదే రోజుల్లో సెప్టెంబరు 18న ఆలయ హుండీలు తెరిస్తే 28రోజుకు రూ.2.05 కోట్లు ఆదాయం వచ్చింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే ఆలయాలు.. ఫుల్.. ఆదాయం నిల్‌గా చెప్పొచ్చు.

31 రోజులకు రూ.2.18 కోట్లు

శ్రీవారి ఆలయంలో బుధవారం లెక్కించిన హుండీల ద్వారా ఆదాయం సమకూరింది. 31 రోజుల కాలానికి జరిగిన ఈ లెక్కింపులో స్వామికి నగదు రూపేణా రూ. 2.18 కోట్ల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ఎన్వీ సత్యనారాయణ మూర్తి తెలిపారు. స్థానిక ప్రమోద కల్యాణ మండపం ఆవరణలో అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ హుండీల లెక్కింపు నిర్వహించారు. ఈ నగదుతోపాటు భక్తులు సమర్పించిన కానుకల రూపేణా 120 గ్రాముల బంగారం, 4.079 కేజీల వెండి లభించిందన్నారు. రద్దయిన పాత నోట్లు రూ. 500(16), 2000(2)తో పాటు విదేశీ కరెన్సీ సైతం అధికంగా లభించింది.



శ్రీవారి ఆలయ హుండీల సొమ్ము లెక్కిస్తున్న సిబ్బంది

నాడు ఖాకీలు.. నేడు టీచర్లు

ఏలూరు జిల్లా పోలీస్ శాఖలో డీఎస్సీలో ఎంపికైన నలుగురు కానిస్టేబుళ్లు

ఏలూరు క్రైం, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : వారంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చినవారే. కష్టపడి చదివారు. ఉపాధ్యాయులుగా రాణించి పేద విద్యార్థులను విద్యావంతులుగా చేసి సమాజాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఉపాధ్యాయ వృత్తిని ఎంపిక చేసుకోవాలని ఆ దిశగా వారు ఉపాధ్యాయ వృత్తి కోసం విద్యను అభ్యసించారు. ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం వచ్చింది.. హమ్మయ్యా అంటూ హాయిగా తమ ఆలోచనలను పక్కనపెట్టలేదు. ఆర్థిక స్వావలంబన కోసం ఓ ఉద్యోగాన్ని పొందారు. ఆ ఉద్యోగంలో క్రమశిక్షణతో విధులను నిర్వర్తిస్తున్నారు. ఆ వృత్తిలో క్షణం తీరిక లేకపోయినా తమ ఆశలను అడియాసలు చేయలేదు. వారు అనుకున్న ఆలోచన ప్రకారం ఏనాటికైనా ఉపాధ్యాయులుగా వృత్తిలో చేరి సమాజానికి ఉత్తమ పౌరులను తీర్చిదిద్దాలని వారి మనస్సులో బలంగా నాటుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరి 12 ఏళ్లపాటు విధులను నిర్వర్తిస్తూ ఏనాటికైనా తాను చదివిన ఉపాధ్యాయ వృత్తికోసం వేచి చూసిన వారు ఒకరు కాగా, ఉద్యోగం వచ్చింది కదా అని పెళ్లిళ్లు అయ్యాయి కదా.. అని అనుకోకుండా పట్టుదలతో తమకు దొరికిన సమయంలోనే వారు ప్రిపేర్ అయ్యారు. అనుకున్న విధంగానే వారి ఆశలను నెరవేర్చుకున్నారు. వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఏలూరు జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆ నలుగురు కానిస్టేబుళ్ల తన కార్యాలయంలో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ వారికి సూచించారు.



టీచర్లుగా ఎంపికైన కానిస్టేబుళ్లను సన్మానించిన జిల్లా ఎస్పీ కిశోర్

భర్త ప్రోత్సాహంతో సాధించా : శీర్ల వనజారాణి



మాది జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామం. రెండేళ్ల బాబు ఉన్నాడు. చదువుకునే రోజుల నుంచే కోకో, రోప్ స్కిప్పింగ్‌లో జాతీయ స్థాయి క్రీడాకారిణిగా రాణించా. నాగార్జున వర్సిటీలో బీపీఈడీ చదివా. 2018లో కానిస్టేబుల్‌గా ఎంపికై పోలీస్‌శాఖలో చేరాను. ప్రస్తుతం లక్కవరం పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా పని చేస్తున్నా. నాకు డ్రిల్ మాస్టార్ అవ్వాలని కోరిక ఎక్కువగా ఉంది. టీచర్‌గా అయితే ఈ అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆలోచనతో ఉన్నా.. పోలీస్ ఉద్యోగం చేస్తున్నప్పటికీ నా ఆలోచన ఏనాటికైనా డ్రిల్ మాస్టర్‌గా రాణించాలనే ఆలోచన ఉంది. తన భర్త డేగల శ్రీనివాస్ ప్రోత్సాహంతోనే డీఎస్సీ పోటీ పరీక్షలకు ప్రిపేరై ఉద్యోగాన్ని సాధించా.

టీచర్ కావాలనే ఆశతోనే : పోతుల అఖిల శ్రావణి



చిన్ననాటి నుంచి టీచర్ అంటే చాలా ఇష్టం. మాది కైకలూరు. కైకలూరులోని జడ్పీ ఓరియంటల్ హైస్కూల్లోనే చదివా. విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదివి, 2014 నుంచి 2016 వరకు దూబర్ల డైట్‌లో డీఎడ్ చేశా. మా తల్లి దండ్రులు వ్యవసాయదారులే. అన్నయ్య మణికంఠ, అక్క కీర్తి, అమ్మనాన్న రాఘవేంద్ర, శేషవేణి చిన్నప్పటి నుంచి తాను టీచర్ అవ్వాలని అల్లారు ముద్దుగా పెంచారు. నిరుద్యోగిగా ఉండడం ఇష్టం లేక 2020లో పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరాను. టీచర్ ఉద్యోగం సాధించాలని అప్పటి నుంచి సమయం దొరికినప్పుడల్లా చదువుతున్నా. ప్రస్తుతం మండవల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా విధులను నిర్వర్తిస్తున్నాను. కానిస్టేబుల్‌గా ఉద్యోగం ఎంతో సంతృప్తినిచ్చింది. ఉపాధ్యాయురాలిగా చూడాలనే మా కుటుంబ సభ్యుల కోరిక నెరవేరుతున్నందుకు ఆనందంగా ఉంది. పేద విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తా.

12 ఏళ్ల నుంచి ఎదురుచూశా : మోటూరి సుబ్రహ్మణ్యం



మా స్వగ్రామం గోపాలపురం మండలం చిట్యాల. తల్లిదండ్రులు వ్యవసాయ దారులే. 2013లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించాను. తాడేపల్లిగూడెం, చేబ్రోలులో పనిచేసి ప్రస్తుతం ఏలూరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో మూడు నెలల క్రితమే చేరా. 2018లో డీఎస్సీలో అర మార్కు తక్కువై ఉద్యోగాన్ని కోల్పోయా. ఎంతో వేదనకు గురయ్యా. ఏమైనా సరే ఉపాధ్యాయుడిగా చేరి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఆశిస్తున్నా. నా సతీమణి సురేఖ టీచర్‌గానే పని చేస్తోంది. మాకు ఇద్దరు అమ్మాయిలు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి స్కూల్ అసిస్టెంట్ (సోషల్)గా ఉద్యోగం పొందాను.

సమయాన్ని వృథా చేయలేదు : ఉయ్యాల శ్రీనివాసరావు



మాది చింతలపూడి మండలం పోతులూరు. మానాన్న ఐటీఐలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. మాఅమ్మ గృహిణి. బీఎస్సీ, బీఈడీ చదివా. నా సతీమణి శిరీక్ష ఎంఎస్సీ బీఈడీ, మాకు ఇద్దరు అబ్బాయిలు. ఎల్‌కేజీ, యూకేజీ చదువుతున్నారు. 2018లో కానిస్టేబుల్‌గా చేరాను. టీచర్ అవ్వాలని సమయం దొరికినప్పుడల్లా చదువుతున్నా.. పోలీస్ శాఖలో పనిచేయడం వల్ల సమాజ పరిస్థితులు తెలుసుకున్నా.. ప్రతి ఒక్కరికి విద్య అనేది ఉంటే వీలైనంత వరకు చెడు వ్యసనాలకు బానిసలు కారు. ఉపాధ్యాయ వృత్తిద్వారా ఎంతో మంది బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చు. లెక్కల్లో ప్రావీణ్యం ఎక్కువగా ఉంటే భవిష్యత్తులో ఎంతో మంది శాస్త్రవేత్తలుగా వెలుగొందుతారు. స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) ఉద్యోగం పొందాను.



ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు

బకాయి వేతనాలు చెల్లించాలని ధర్నా

ఏలూరు రూరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) :సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం పథకంలో కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం డీఆర్‌వో విశ్వేశ్వరరావుకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి మాట్లాడుతూ జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు 3,200 మంది పనిచేస్తున్నారన్నారు. వీరికి మూడు నెలల నుంచి వేతన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వీరికి ఇచ్చే వేతనం రూ. మూడు వేలు అవి కూడా నెలలు తరబడి పెండింగ్ పెట్టడం చాలా కష్టతరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలలు వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.లింగరాజు, డీఎన్వీడీ ప్రసాద్, ఇస్సాక్, రాంబాబు, రమణారావు, చంద్రకళ, లక్ష్మి, శ్రీలక్ష్మి, కుమారి, రాజేశ్వరి, పుష్ప, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

'ఆయుష్'లో అరుదైన శస్త్రచికిత్స

గొంతులో ఇరుక్కున్న ఎముకను తొలగించిన వైద్యులు



రోగితో ఆయుష్ హాస్పిటల్ వైద్యులు (ఇన్‌సెట్‌లో) ఎముక ముక్క

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మాంసం తింటున్న సమయంలో పొరపాటున ఎముక ముక్క అన్ననాళంలో ఇరుక్కుపోగా.. తిన్నది మింగలేక, ఊపిరాడక కుప్పకూలేస్థితికి చేరుకున్న ఓ వ్యక్తికి ఏలూరు ఆయుష్ హాస్పిటల్ వైద్యులు ఎండో స్కోపితో శస్త్రచికిత్స చేసి ప్రాణాపాయం నుంచి కాపాడారు. వివరాలను ఆసుపత్రి మేనేజర్ కాశీనాథ్ జాన్సి బుధవారం స్థానిక మీడియాకు తెలిపారు. గొంతులో ఎముక ఇరుక్కున్న వ్యక్తిని కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి ఆయుష్ ఆసుపత్రికి తీసుకురాగా, హాస్పిటల్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు, హెపటోబిలియరీ అండ్ బేరియాట్రిక్ సర్జన్ డాక్టర్ వేమూరి ప్రసన్నకుమార్ అత్యవసర విభాగంలో పరీక్షించి ఎండోస్కోపీ చికిత్సతో ఎముకను సురక్షితంగా తొలగించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ మాంసం తినేటప్పుడు ఎముకలు జాగ్రత్తగా నమలాలని, గొంతులో ఏ వస్తువు ఇరుక్కుపోయినా ఇంట్లో ప్రయత్నాలు చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదిస్తే ప్రాణాపాయం ఉండదు. శస్త్ర చికిత్సకు అనస్థీషియా నిపుణులు డాక్టర్ రాజేష్, సిబ్బంది సహకరించారు.


సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, మంత్రి నిమ్మలకు గజమాల


సీఎం చంద్రబాబుకు మహిళల స్వాగతం


ప్రజలకు మంత్రి లోకేశ్ అభివాదం


వధూవరులను ఆశీర్వదిస్తున్న బాలకృష్ణ


హెలికాప్టర్ దిగి వస్తున్న సీఎం చంద్రబాబు, భువనేశ్వరి

నిరాడంబరుడు నిమ్మల

- సీఎం చంద్రబాబు కితాబు.. రామానాయుడి కుమార్తె వివాహ వేడుక..
- వధూవరులను ఆశీర్వదించిన సీఎం దంపతులు, లోకేశ్

పాలకొల్లు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ, దుర్గాహరిహర సాయి పవన్‌కుమార్‌ల వివాహం బుధవారం పాలకొల్లులో వైభవంగా జరిగింది. వధూవరులను సీఎం చంద్రబాబునాయుడు, భువనేశ్వరి, వారి కుమారుడు మంత్రి లోకేశ్ ఆశీర్వదించారు. అనంతరం వధూవరులు, మంత్రి రామానాయుడు దంపతులతో కలిసి రౌండ్ టేబుల్ చుట్టూ కూర్చుని గంట సేపు ముచ్చటించారు. 'మంత్రి నిమ్మల నిరాడంబరుడికి నిలువెత్తు నిదర్శనం. నిత్యం ప్రజాసేవలో తరించడం, అహర్నిశలు శ్రమించడం ఆయన ఆభరణాలు. జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్‌లు మూసివేసినా పాలకొల్లులో దాతల సహకారంతో ఆయన అన్నా క్యాంటీన్‌లు నిర్వహించడం గొప్ప విషయం' అని చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరికి చెప్పారు. లోకేష్ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్‌కి పేదలు ఎవరైనా ఒకరోజు రాకుంటే గుర్తుపెట్టుకుని మరీ అడిగిన వ్యక్తిత్వం ఉన్న మనిషి. దటీజ్ రామానాయుడంటూ ఆయన సేవలను కొనియాడారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రు లు గొట్టిపాటి రవికుమార్, నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధా కృష్ణ, తోట సీతారామలక్ష్మి, కొత్తపల్లి సుబ్బారాయుడు, పీతల సుజాత, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు తదితర ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించి, శుభా కాంక్షలు తెలిపారు.

కుమార్తె పెళ్లిలోనూ పసుపు చొక్కానే

తెలుగుదేశం పార్టీ కార్యకర్త నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎదిగిన మంత్రి డాక్టర్ నిమ్మల తన జీవితంలో నిత్యం పార్టీ రంగు పసుపు చొక్కాతోనే కనిపిస్తారు. తన కుమార్తె శ్రీజ వివాహ వేడుక లోను అదే పసుపు చొక్కాతో కనిపించారు. పార్టీ పట్ల ఆయనకున్న అచంచలమైన విశ్వాసానికి ఇది నిదర్శనమని పార్టీ శ్రేణులు, సీఎం సహా పలువురు నేతలు కొనియా డారు. ఇదే సమయంలో పెద్ద సంఖ్యలో వివాహానికి హాజరైన అభిమానులు, పార్టీ శ్రేణులు పసుపు చొక్కాలు, మహిళలు చీరలు ధరించి సీఎం చంద్రబాబు దంపతులను ఆహ్వానించారు. కల్యాణ వేదిక వద్ద సందడి చేశారు.


పెళ్లికుమార్తె శ్రీజతో మాట్లాడుతున్న భువనేశ్వరి.. వధూవరులతో విందు ఆరగిస్తున్న సీఎం దంపతులు, మంత్రి లోకేశ్ తదితరులు



అధ్యక్షా..

అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సమస్యలపై గళమెత్తారు.. ఎవరేమన్నారంటే..

• మహిళల ఉచిత ప్రయాణానికి అనుమతించాలి



రాష్ట్ర సరిహద్దులో వున్న గ్రామాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్-6లోని స్త్రీ శక్తి ఉచిత ప్రయాణం అంతర్రాష్ట్ర పల్లె వెలుగులో అర్హత ఉన్న మహిళలను అనుమతించడం లేదు. సరిహద్దు వరకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలి. చింతలపూడి నియోజకవర్గం తెలంగాణ సరిహద్దులో ఉంది. ఆంధ్ర బస్సుల్లో రాకపోకల్లో సరిహద్దు గ్రామాల్లోని అర్హులైన మహిళలను అనుమతించకపోవడం వల్ల ఉచిత ప్రయాణం ప్రయోజనం నెరవేరడం లేదు. వీటిని అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలి.

- చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్

• ఆక్వా రైతులకు మరిన్ని రాయితీలివ్వాలి



ఆక్వా చట్టం సరళీకృతం చేయడం శుభ పరిణామం. కేంద్రం నుంచి మరిన్ని రాయితీలు పొందడానికి కృషి చేయాలి. రొయ్య రైతులకు నాణ్యమైన సీడ్, మేత, తక్కువ ఖర్చుతో రవాణా ఏర్పాటు చేయాలి. రైతులను కరెంట్ నుంచి సోలార్ వైపు మరలించడానికి రైతు లకు సోలార్ కరెంట్‌పై రాయితీలు ఇవ్వాలని కోరుతున్నా.

- ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

• ఆక్వా చట్టం రైతులకు వరం



చేపల పెంపకపు అభివృద్ధి ప్రాధికార చట్టం 25 సవరణ ఆక్వా రంగానికి మరింత ఊతమిచ్చింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడేవారు. చెరువులు తవ్వుకోవాలంటే సవాలక్ష ఆంక్షలు. ఈ సవరణ ద్వారా రైతులు ఉచితంగా అనుమతులు తీసుకోవచ్చు. దీనివల్ల ఆక్వా రంగం మరింత విస్తరిస్తుంది.

- తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

• సంప్రదాయ పరిశ్రమలను ఆదుకోవాలి



రాష్ట్రంలో సంప్రదాయ పరిశ్రమల ద్వారా అనేక లక్షల మంది కార్మికులు జీవిస్తున్నారు. కొవిడ్ తర్వాత ఆ పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. టెక్స్‌టైల్ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా పెరిగిపోయిందని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేస్తున్నట్టు ఆ శాఖ తెలిపింది.

- శాసనమండలి సభ్యుడు వంక రవీంద్రనాథ్

భైరవపట్నం రైల్వే గేటు మూసివేత

కైకలూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):పామర్రు-దిగమర్రు జాతీయ రహదారిలో మండవల్లి మండలం భైరవపట్నం వద్ద ఎల్‌సి నెం. 72వ రైల్వేగేటు మరమ్మతుల కోసం నిలిపివేశారు. బుధవారం ఉదయం నుంచి ఈ నెల 30వ తేది వరకు 7 రోజులపాటు గేటును మూసివేయడంతో వాహనదారులకు పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లేలా సూచనలు చేశారు. కైకలూరు ఏలూరురోడ్డు సెంటర్లో బారికేడ్లు అడ్డుగా పెట్టి వాహనదారులకు దారిమళ్లింపు మార్గాలను సూచించారు. కైకలూరు నుంచి ముదినేపల్లి గుండా గుడివాడ వెళ్లేవారు కైకలూరు మార్కెట్‌యార్డ్ నుంచి కోరుకొల్లు, సింగరాయపాలెం మీదుగా ముదినేపల్లి, గుడివాడ వెళ్లాలని సూచించారు. అలాగే ముదినేపల్లి, కైకలూరు వచ్చే ప్రజలు సింగరాయపాలెం, కోరుకొల్లు మీదుగా కైకలూరు చేరుకోవాలన్నారు.



నేడే మెగా నియామకాలు

- ఏలూరు చేరుకున్న డీఎస్సీ అభ్యర్థులు, సహాయకులు
- 50 ప్రత్యేక బస్సుల్లో వెలగపూడికి ప్రయాణ సౌకర్యం

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఉమ్మడి జిల్లాలో ఎంపికైన మెగా డీఎస్సీ అభ్యర్థులు నియామక పత్రాలు తీసుకునేందుకు వీలుగా బుధవారం ఏలూరు చేరుకున్నారు. ఉమ్మడిపశ్చిమ జిల్లాలో జోనల్ పోస్టులతో సహా మొత్తం 1231 మంది అభ్యర్థులకు గురువారం వెలగపూడిలో నిర్వహించనున్న సభలో ఉద్యోగ నియామక పత్రాలను సీఎం చంద్రబాబు అందజేయనున్నారు. ఈ సభకు హాజరయ్యేందుకు డీఎస్సీ ఉపాధ్యాయ అభ్యర్థులకు ఏలూరులోని 9 పాఠశాలలు/ సంక్షేమ వసతి గృహాల్లో వసతిని జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసింది. అభ్యర్థులు తమ రిసీవింగ్ సెంటర్లకు ఆయా ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రమే చేరుకోగా అధికారులు నమోదు చేసుకుని ఐడీ కార్డులందజేశారు. వివిధ కారణాలతో 34 మంది ముందస్తు అనుమతి తీసుకుని మినహాయింపు పొందగా, మరికొందరు స్థానికులు రిసీవింగ్ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుని గురువారం ఉదయం 6 గంటలకల్లా తిరిగి హాజరయ్యేలా పర్మిషన్ తీసుకుని వెళ్లిపోయారు.

ప్రతి పది బస్సులకో వైద్యాధికారి

రిసీవింగ్ సెంటర్లలో అభ్యర్థులకు వసతి, ఇతర సౌకర్యాలను కల్పించడానికి, పర్యవేక్షించడానికి ప్రతి ఆరుగురు అభ్యర్థులకు ఒక వ్యాయామ విద్య ఉపాధ్యాయుడిని నియమించారు. ప్రతి 25 మంది అభ్యర్థులకు ఎంఈవో, ప్రతి రెండు సెంటర్లకు ఒక ఉప విద్యాశాఖాధికారి చొప్పున విద్యాశాఖ నియమించగా, సెంటర్లలో సౌక ర్యాలను పర్యవేక్షించేందుకుగాను విద్యాశాఖతో సంబంధంలేని పది మంది ప్రత్యేకాధికారులను సెంటర్‌కు ఒకరు చొప్పున కలెక్టర్ వెట్రి సెల్వి నియమించారు. తిరుగు ప్రయాణంలో అందరికీ అనువుగా ఉండేలా అభ్యర్థులను ఏలూరు ఇండోర్ స్టేడియం వద్ద దించేలా ఏర్పాట్లు చేశారు. అక్కడి నుంచి గమ్య స్థానాలకు చేరుకునేందుకు అభ్యర్థులు సొంత ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.

జడ్పీ చైర్‌పర్సన్‌కు ఆహ్వానం


ఆహ్వానపత్రం అందజేస్తున్న డీఈవో

ఏలూరు సిటీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ- 2025లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు నియా మక పత్రాలు అందజేసే కార్యక్రమానికి రావాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్‌కు జిల్లా విద్యాశాఖాధికారి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమానికి ఆహ్వానం రావటం సంతోషంగా ఉందని జడ్పీ చైర్‌పర్సన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వెబ్‌సైట్‌లో వైద్య ఉద్యోగార్థుల మెరిట్ జాబితా

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జాతీయ ఆరోగ్య పథకం(ఎన్‌హెచ్‌ఎం) కింద కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ విధానంలో ఏడాది కాలపరిమితికి భర్తీచేయతల పెట్టిన 6 డేటా ఎంట్రీ ఆపరేటర్, 4 ఎల్జీఎస్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్టును జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ పీజే అమృతం ఒక ప్రకటనలో తెలిపారు. జాబితా రిమార్క్స్ కాలమ్‌లో నిర్దేశిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను సంబంధిత అభ్యర్థులు ఈ నెల 27లోగా ఏలూరు డీఎంహెచ్‌వో కార్యాలయంలో సమర్పించేందుకు అవకాశం ఇస్తున్నట్టు, గడువులోగా అందజేయని అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోబోమని తెలిపారు.

7న ఏపీటీఎఫ్ చలో విజయవాడ


మాట్లాడుతున్న సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24 (ఆంధ్ర జ్యోతి): పెండింగ్ డీఏలను దసరా పండుగ సందర్భంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అక్టోబరు 7న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలిరావాలని ఏపీటీఎఫ్-1938 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నిర్వహించిన విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణమే పీఆర్సీని, ఛైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. వెంటనే 30 శాతం ఇంటెరిమ్ రిలీఫ్ (ఐఆర్)ను ప్రకటించాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై బనాయించిన కేసులను రద్దుచేయడానికి సీఎం ప్రత్యేక చొరవతీసుకోవాలని సంఘ నాయకుడు కృష్ణ డిమాండ్ చేశారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న నాగహనుమాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు

నాగహనుమాన్ కంపెనీకి 'బీకే గొయెంకా' అవార్డు

దెందులూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): దెందులూరులోని నాగహనుమాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు అరుదైన గౌరవం దక్కింది. సాల్వెంట్ వెజిటెబుల్ ఆయిల్ ఇండ్రస్ట్రీస్ ట్రేడ్ అసోసియేషన్ సమావేశం ముంబైలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో నాగహనుమాన్ కంపెనీకి దేశంలోనే అత్యున్నతమైన బీకే.గొయెంకా (ఎస్‌ఈఏ) అవార్డును అసోసియేషన్ అందజేసింది. దేశంలోనే అత్యధిక వేగంగా నాణ్యమైన రిఫైన్డ్ బ్రాన్ ఆయిల్ ఉత్పత్తి చేసినందుకు ఈ ప్రథమ శ్రేణి అవార్డు దక్కిందని ఛైర్మన్ నూకల రామకృష్ణ తెలిపారు. బుధవారం కంపెనీ ఛైర్మన్ నూకల రామకృష్ణ, డైరెక్టర్లు నూకల లక్ష్మణరావు, నూకల బాలాజీ, వైస్ ఛైర్మన్ గురుశేఖర్, టెక్నికల్ డైరెక్టర్ టి.భాస్కర్‌లు ఈ అవార్డును అందుకున్నారు. కంపెనీ యాజమాన్యం మాట్లాడుతూ తమ సంస్థ ఆయిల్, చేపలు, రొయ్యల ఫీడ్, పాలిమర్ బాక్స్‌లు, రైస్ మిల్లింగ్‌లలో నాణ్యతను పాటిస్తున్నట్టు తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు, సిబ్బందికి ఈ అవార్డును అంకితమిస్తున్నట్టు తెలిపింది.


మునిసిపల్ ఆర్డీ నాగ నరసింహారావుకు మొక్క అందిస్తున్న రామ్‌కుమార్

'ప్రజలకు సత్వర సేవలందించాలి'

తణుకు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):ప్రజలకు అవసరమైన సేవలను సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం రీజనల్ డైరెక్టర్, కం అప్పిలేట్ కమిషనర్ సీహెచ్. నాగ నరసింహారావు చెప్పారు. బుధవారం తణుకు మునిసిపల్ కార్యాలయంలోని ఉమ్మడి జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లతో పలు అభివృద్ధి పనులు, పుర సేవలు అమలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పుర ప్రజల కోసం తీసుకొచ్చిన పలు యాప్‌లు వినియోగంపై అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ టి.రామ్‌కుమార్‌తోపాటు ఉమ్మడి జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం సమాచారం

వేర్వేరు చోట్ల ఐదుగురి మృతి

ఉమ్మడి పశ్చిమ జిల్లాలో బుధవారం వేర్వేరుచోట్ల మొత్తం ఐదుగురు మృతి చెందారు. భార్యపై కోపంతో వృద్ధుడు, అప్పుల బాధతో ఒకరు, మిల్లులో పనిచేస్తూ ప్రమాదవ శాత్తు ఒకరు, రహదారి ప్రమాదంలో గిరిజన మహిళ, బ్రిడ్జి పై నుంచి పడి ఒకరు మృతి చెందారు.

భార్యపై కోపంతో వృద్ధుడి ఆత్మహత్య

ఏలూరు క్రైం/కామవరపుకోట, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):భార్యపై కోపంతో ఒక వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కామవరపుకోట మండలం జీలకర్రగూడెం గ్రామానికి చెందిన పోతురాజు సూర్యనారాయణ(70) అతిగా మద్యంతాగుతూ తరచూ భార్యతో గొడవ పడుతూ ఉంటాడు. ప్రతిసారి తాను ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ ఉండేవాడు. ఈ నెల 23న మద్యం తాగి వచ్చి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి బయటకు వెళ్లి పురుగుల మందుతాగి వచ్చాడు. అతడి పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

అప్పుల బాధతో ఒకరు..

ఏలూరు క్రైం, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నూజివీడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన కె.రాజశేఖర్(35) ఇంటి నిర్మాణం కోసం ఐదున్నర లక్షల రూపాయలు అప్పు చేశాడు. అది తీర్చే మార్గం కానరాక ఈనెల 23న పురుగుల మందు తాగాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

మిల్లులో పనిచేసే వ్యక్తి మృతి

పెనుగొండ, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): పెనుగొండలో సుబ్రహ్మణ్యం రైస్‌మిల్లులో పనిచేసే కార్మికుడు మృతి చెందినట్టు హెడ్ కానిస్టేబుల్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. ఇరగవరం మండలం ఐతంపూడి గ్రామానికి చెందిన దంపనబోయిన నాగేశ్వరరావు(50) మంగళవారం రైస్ మిల్లులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పడిపోయి తీవ్రంగా గాయపడడంతో స్థానిక సీహెచ్‌సీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరేసరికి ప్రాణాలు విడిచినట్టు వైద్యులు నిర్ధారించారన్నారు. పెనుగొండ రైస్ మిల్లులో 15 ఏళ్ల నుంచి పనిచేస్తున్నారు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అతడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. బుధవారం పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు హెచ్‌సీ తెలిపారు.

గిరిజన మహిళ మృతి

కుక్కునూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లకుంట గ్రామానికి చెందిన పూణెం హుస్సేన్ (52) అనే గిరిజన మహిళ రహదారి ప్రమాదంలో మృతి చెందింది. కుమారుడు పూణెం రాము ద్విచక్రవాహనంపై ఆమె ప్రయాణిస్తుండగా తెలంగాణలోని సీతాయిగూడెం గ్రామ సమీపంలో ద్విచక్రవాహనం ప్రమాదానికి గురైంది. తీవ్రంగా గాయపడిన ఆమెను అటువైపుగా వస్తున్న తెలంగాణలోని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే స్పందించి ఆమెను వైద్యశాలకు తరలించారు. ఈ క్రమంలో కొత్తగూడెంలో వైద్యచికిత్స పొందుతూ మృతి చెందింది. మృతి చెందిన కుటుంబాన్ని స్థానిక టీడీపీ నాయకులు ములిశెట్టి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, జనసేన అధ్యక్షుడు ఎం. యుగంధర్ పరామర్శించారు.

ప్రత్తిపాడు బ్రిడ్జిపై నుంచి పడి ఒకరి మృతి

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెంటపాడు మండలం ప్రత్తిపాడు బ్రిడ్జిపై నుంచి ఓ వ్యక్తి పడి మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలివి.. తాడేపల్లిగూడెంలోని టిడ్కో ఇంటిలో నివాసం ఉంటున్న పాతగొలుసు రాజేష్‌బాబు(42) ఫుడ్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తుంటాడు. మంగళవారం రాత్రి ఎనిమిది గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్తున్నానని భార్యతో చెప్పి బయటకు వచ్చాడు. అనంతరం బ్రిడ్జిపై నుంచి పడిపోయినట్టు సమాచారం. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని పెంటపాడు హెచ్‌సీ వెంకటేశ్వరరావు తెలిపారు.

ఒకరి మరణానికి కారణమైన వ్యక్తికి ఐదేళ్ల జైలు

సహకరించిన భార్యకు జరిమానా

ఏలూరు క్రైం : ఓ వ్యక్తిపై దాడి చేసి అతడి మృతికి కారణమైన ప్రధాన ముద్దాయికి ఐదేళ్ల జైలు శిక్ష, సహకరించిన అతడి భార్యకు రూ.5వేలు జరిమానా విధిస్తూ ఏలూరు జిల్లా రెండో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని బుధవారం తీర్పునిచ్చారు. టి.నరసాపురం మండలం బొర్రంపాలెం హైస్కూలు రోడ్డులో రాయల వీరయ్య(64) తన భార్యతో చిన్న కుమారుడైన నానితో కలిసి ఉంటున్నారు. నానికి జంగారెడ్డిగూడెంకు చెందిన పద్మతో వివాహమైంది. ఈ క్రమంలో నాని ఇంటి ఎదురుగా నివాసముంటున్న పి.వెంకటరమణతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈవిషయంలో తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ ఘటన జరగడానికి నాలుగు నెలల ముందు పద్మ జంగారెడ్డిగూడెంలోని తన పుట్టింటికి వెళ్లిపోయింది. అయినా వెంకటరమణ జంగారెడ్డిగూడెం వెళ్లేవాడు. ఈక్రమంలో 2015 జనవరి 15న సంక్రాంతి పండుగ నేపథ్యంలో వీరయ్య తన ఇంటి వద్ద బంధు వులతో కలిసి పిండివంటలు చేసుకుంటూ పండుగ సమయంలో పిల్లలను ఇంటి వద్ద లేకుండా చేసిందని తన కోడలు పద్మను తిడుతుండగా ఇంటి ముందే ఉన్న వెంకటరమణ కల్పించుకుని గొడవపడ్డాడు. ఇద్దరి మధ్య వాగ్వివాదం పెరగడంతో వెంకట రమణ వీరయ్యపై దాడి చేశాడు. వెంకటరమణ భార్య. భర్తతో కలిసి వీరయ్యపై దాడికి దిగింది. ఆ మరుసటి రోజున కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ వీరయ్య మృతి చెందాడు. ఈ కేసు ఏలూరులోని రెండో అదనపు సెషన్స్ కోర్టులో నేరం రుజువైనందున ముద్దాయి వెంకటరమణకు ఐదేళ్ల జైలు, నేరానికి సహకరించిన అతని భార్య వెంకటలక్ష్మికి రూ. 5 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని బుధవారం తీర్పునిచ్చారు.

వృద్ధురాలిపై సైబర్ నేరగాళ్ల వల

- రూ. 51 లక్షలు అపహరణ

ఏలూరు క్రైం : వృద్ధ మహిళను డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు మోసం చేసి ఆమె వద్ద నుంచి రూ.51 లక్షలను అపహరించిన ఘటన ఏలూరులో జరిగింది. వివరాలివి.. ఏలూరు ఆర్‌ఆర్‌పేటకు చెందిన ఒక వృద్ధురాలు(66) భర్తతో కలిసి జీవిస్తున్నారు. గతంలో న్యాయవాదిగా వృత్తిని కొనసాగించారు. వీరి పిల్లలు విదేశాల్లో సెటిల్ అయ్యారు. ఆ వృద్ధురాలు గ్రీన్‌కార్డు హోల్డర్. ఈ నెల 13న గుర్తు తెలియని వ్యక్తి ఆమెకు ఫోన్‌చేసి మీ ఆధార్ నంబర్‌పై సిమ్ కొనుగోలు చేసి అసాంఘిక కార్యక్రమాలను వినియోగిస్తున్నారని ఫిర్యాదులు అందాయని తెలిపారు. అనంతరం వీడియో కాల్స్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ దుస్తుల్లో ఉన్న ఒక వ్యక్తి తాను బెంగళూరుకు చెందిన పోలీసు అధికారులమని మీపై ముంబై ప్రాంతంలో బ్యాంకు ఖాతాలు ఉన్నాయని వాటి ద్వారా నేరస్తులకు నగదు బదిలీ అయిందని మీపై కేసులు నమోదయ్యాయని బెదిరించి, వాటికి సంబంధించిన నకిలీ పత్రాలను వాట్సాప్ ద్వారా ఆమెకు షేర్ చేశాడు. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నామని తెలిపారు. ఆ వృద్ధురాలు బయట పడేయమని వారిని కోరగా.. ఆమె నుంచి ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు దఫదఫాలుగా అక్షరాల 51 లక్షల రూపాయలను సైబర్ నేరగాళ్ల అకౌంట్లకు చెల్లించారు. చివరకు తాను మోసపోయానని బుధవారం ఏలూరు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. టూ టౌన్ సీఐ అశోక్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాల వేలం ద్వారా రూ.10 లక్షల 38 వేల ఆదాయం

ఏలూరు క్రైం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):ఏలూరు జిల్లా ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో సీజ్ చేసిన వాహనాల వేలం ప్రక్రియ బుధవారం సాయంత్రం నిర్వహించగా రూ.10 లక్షల 38 వేలు వచ్చినట్టు జిల్లా ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం తెలిపారు. ఈ వేలంలో ఏడు గూడ్స్ క్యారియర్లు,ఒక మ్యాక్సీ క్యాబ్, ఒక కాంట్రాక్టు, క్యారేజ్ బస్సు, మూడు ఆటో రిక్షాలు, ఒక ట్రాక్టర్, ఒక ట్రైలర్, ఆరు మోటారు సైకిల్స్‌ను రోడ్డువర్తి స్క్రాబ్ కింద వేలం నిర్వహించారు. మొత్తం 20 వాహనాలకు వేలం వేశామని తెలిపారు.

పీజీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): సీఆర్‌రెడ్డి అటానమస్ కళాశాల పీజీ రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం కళాశాల యూజీ, పీజీ కరస్పాండెంట్లు డాక్టర్ విష్ణుమోహన్, కె.శ్రీనివాసరావు విడుదల చేశారు. ఫలితాలను విద్యార్థులు కళాశాల వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవచ్చని ప్రిన్సిపాల్ రామరాజు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు, పీజీ కోర్సుల డైరెక్టర్ యలమర్తి బాబు, తదితరులు పాల్గొన్నారు.











నగరంలో ఘనంగా దేవీ నవరాత్రులు


పడమర వీధి గంగానమ్మ గుడిలో గాయత్రి అలంకరణ

ఏలూరుకార్పొరేషన్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు డివిజన్లలో అమ్మవారి ఆలయాల వద్ద జరుగుతున్న దేవీ నవరాత్రులు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి అన్నపూర్ణాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. బావిశెట్టివారిపేటలోని కనకదుర్గాంబ అమ్మవారికి మూకాంబికాదేవిగా అలంకరించారు. పవరుపేటలోని కంచి కామాక్షి పీఠం వద్ద అమ్మవారికి గాయత్రీదేవిగా అలంకరించారు. రేవులింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో సామూహిక పూజలు, అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చనలు, పారాయణలు నిర్వహించారు. ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. ఆలయాల నిర్వాహకులకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకుని భక్తి సంకీర్తనలు ఆలపించి భజనలు నిర్వహించి పారాయణ జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అన్నపూర్ణాదేవిగా క్షేత్రదేవత కుంకుళ్లమ్మ

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): సాక్షాత్తు పరమశివునికి అన్నప్రసాదాన్ని అందజేసే అన్నపూర్ణాదేవిగా క్షేత్రదేవత కుంకుళ్లమ్మ బుధవారం భక్తులకు దర్శనభాగ్యాన్ని కల్పించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు కుంకుళ్లమ్మవారి ఆలయంలో ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శంఖు, చక్రాలను ధరించి చేతిలో అక్షయ పాత్రతో పరమేశ్వరుడికి అన్నాన్ని ప్రసాదించే అన్నపూర్ణ అలంకారంలో ఉన్న అమ్మ భక్తులను అలరించింది.






అనుమతులు లేకుండా స్కానింగ్ సెంటర్

సీజ్ చేశామన్న డీఎంహెచ్‌వో

ఏలూరు క్రైం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): అనధికారికంగా ఓ వైద్యుడు తన ఇంట్లోనే స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి కార్యకలాపాలు సాగిస్తున్నాడు. సమాచారం అందుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేసి సెంటర్ సీజ్ చేశారు. గతంలో ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో పర్యవేక్షులుగా, ఆసుపత్రిలోని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ వైద్యుడిగా, ప్రస్తుతం రెడ్ క్రాస్ వైద్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్ఎస్ఆర్‌కే వర ప్రసాదరావు అశోక్‌నగర్‌లోని తన నివాసంలో కొంతకాలంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. దీనికి ఎలాంటి అనుమతులు లేవు. గర్భ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నారని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో స్కానింగ్ వ్యవహారం తన దృష్టికి రావడంతో 23వ తేదీ రాత్రి డీఎంహెచ్‌వో డాక్టర్ పీజే అమృతం తమ సిబ్బందితో వెళ్ళి అక్కడ తనిఖీలు చేశారు. స్కానింగ్‌లు చేస్తున్నారని నిర్ధారణ కావడంతో సీజ్ చేశారు. దీనిపై డీఎంహెచ్‌వో డాక్టర్ అమృతం మాట్లాడుతూ ప్రాథమికంగా సీజ్ చేసి జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టామన్నారు. ఆమె ఆదేశాల అనంతరం చర్యలుంటాయని, గర్భ నిర్ధారణ పరీక్షలు చేశారా లేదా అనే దానిపై స్పష్టలేదని, ఆరా తీస్తున్నామని అన్నారు.





నిప్పులగుండం ప్రారంభం


దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండుగొలనుకుంటలో ఉన్న కండిగలమ్మ ఆలయాన్ని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు బుధవారం రాత్రి సందర్శించారు. దసరా మహోత్సవాల్లో భాగంగా నిప్పులగుండాన్ని భక్తులు, భవానీలు తొక్కే కార్యక్రమం చేపట్టగా ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం భక్తులు, భవానీలు, కుంకుళ్లమ్మమాల ధరించి నిప్పుల గుండాన్ని తొక్కారు. టీడీపీ నేత లంకా సత్తిపండు, స్థానిక సొసైటీ చైర్మన్ అద్దంకి రామచంద్రశేఖర్ పాల్గొన్నారు.



పెండింగ్ జీతాలు విడుదల చేయాలి




ధర్నా చేస్తున్న శానిటేషన్ వర్కర్లు

ఏలూరు రూరల్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): స్కూల్ శానిటేషన్ వర్కర్స్ గత మూడు నెలల పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వ పాఠశాల కలెక్టర్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డీఎన్వీడీ ప్రసాద్‌లు మాట్లాడుతూ పాఠశాలలను, పాఠశాలల్లో మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుతూ భావిభారత పౌరుల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తున్న శానిటేషన్ వర్కర్లకు సకాలంలో జీతాలివ్వకుండా ఉండటం సిగ్గుచేటన్నారు. జీతాలను సక్రమంగా మొదటి వారంలోనే ఇవ్వాలని కనీస వేతనం రూ.15000 రూపాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దసరా సెలవుల్లోపు జీతాలివ్వకుంటే సమ్మె చేయాల్సి వస్తుందన్నారు. అనంతరం డీఆర్వోకి విన తిపత్రం అందజేశారు. స్కూల్ శానిటేషన్ వర్కర్స్ యూ నియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌసియా, విజయలక్ష్మి, పూజిత, బి.నాగరాణి, ఆశాలత పాల్గొన్నారు.









మోటారు వాహన ఇన్‌స్పెక్టర్ మురళి అనారోగ్యంతో మృతి



ఏలూరు క్రైం, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నూజివీడు మోటారు వాహన రవాణా తనిఖీ అధికారి జి.నాగమురళి(59) అనారోగ్యంతో మంగళవారం అర్ధరాత్రి మరణించారు. అయన గత కొంత కాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మచిలీపట్టణం మండలం పోలవరంలోని తన స్వగ్రామంలో మరణించడంతో సమాచారం అందుకున్న జిల్లా ఉపరవాణా శాఖాధికారి షేక్ కరీమ్, ఆర్టీవో బి శేఖర్, రాష్ట్ర రవాణాశాఖ కార్యాలయం నుంచి వెళ్లినివాళులర్పించారు.

మానసిక రుగ్మతలపై అవగాహన

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మానసిక ఆరోగ్యంపై బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ గిరిబాబు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి బహుముఖంగా వ్యవహరించాల్సిన ప్రస్తుత రోజుల్లో మానసిక ఒత్తిడి తీవ్రతరమవుతోందని, ఈ ఒత్తిడి రుగ్మతగా మారకముందే మేలుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వైద్యఆరోగ్యశాఖ క్లినికల్ సైకాలజిస్టు డాక్టర్ శ్రీనివాసరావు, మానసిక వైద్యనిపుణులు డాక్టర్ హన్నాకోమలి మాట్లాడుతూ మానసిక రుగ్మతలను అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ విజయ్ కుమార్, సీపీడీసీ సభ్యులు వెంకటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చండి

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకిచ్చిన హామీలు నెరవేర్చాలని ఏపీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వై.దేముడు డిమాండ్ చేశారు. 11వ పీఆర్సీ బకాయిల చెల్లింపు, 12వ పీఆర్సీకి చైర్మన్ నియామకం, ఎయిడెడ్ పాఠశాలల టీచర్లకు ఈహెచ్ఎస్ సౌకర్యం, పెండింగ్‌లో ఉన్న 4 విడతల డీఏలను ప్రకటించి నిదులను విడుదల చేయడం, తదితర సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.





అన్నపూర్ణదేవి దర్శనం

ఉమ్మడి జిల్లాలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దసరా ఉత్సవాల్లో మూడో రోజు అమ్మవారిని అన్నపూర్ణదేవిగా అలంకరించారు. ద్వారకాతిరుమలలో కుంకుళ్లమ్మ, జంగారెడ్డిగూడెంలో వాసవీ కన్యకా పరమేశ్వరి, ఏలూరు సత్రంపాడులోని సౌభాగ్యలక్ష్మీదేవి, అంబికా దేవి అమ్మవార్లు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. తాడేపల్లిగూడెంలోని శ్రీవాసవీ కన్యకా మాత, ఆచంట పార్వతి అమ్మవార్లు అన్నపూర్ణదేవిగా దర్శనమిచ్చారు. భీమవరం పట్టణంలోని మావుళ్లమ్మ, కనకదుర్గమ్మ అమ్మవార్లు గాయత్రీదేవి అలంకరణ చేశారు. కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని ధైర్యలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు.


ద్వారకాతిరుమలలో కుంకుళ్లమ్మ..గుబ్బల మంగమ్మకు గాజుల అలంకరణ.. రాట్నాలకుంటలో అలంకరణలో రాట్నాలమ్మ


భీమవరంలో గాయత్రీదేవిగా మావుళ్లమ్మ.. కాళ్లకూరులో ధైర్యలక్ష్మి అమ్మవారు.. తాడేపల్లిగూడెంలో వాసవీమాత


జంగారెడ్డిగూడెంలో వాసవీ కన్యకా పరమేశ్వరి.. సత్రంపాడులో సౌభాగ్యలక్ష్మీదేవి.. అంబికాదేవి అమ్మవార్లు


తాడేపల్లిగూడెం 17వ వార్డులో టీడీపీ నేత గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో విశ్వదుర్గేశ్వరి అమ్మవారిని, ఆలయాన్ని రూ.50,30,000 కరెన్సీ నోట్లతో అలంకరించారు.



భీమవరంలో గాయత్రీదేవిగా కనకదుర్గమ్మ.. ఎల్‌బీచర్లలో గంగాలమ్మ.. ఆచంట పార్వతి అమ్మవారు

28న సాహితీ పట్టాభిషేక మహోత్సవం

ఏలూరు రూరల్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రపంచ తెలుగు సంస్కృతి కళావేదిక, తెలుగు రైటర్స్ అకాడమీ, శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28న సాహితీ పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తామని ఆ సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థసారధి తెలిపారు. కవులు, సాహితీవేత్తలు, రచయితలకు అవార్డుల అందజేస్తామని తెలిపారు.

ఏమిటిది స్వామీ..!

ఫ్రీ బస్సులతో దేవాలయాలకు పెరగని హుండీ ఆదాయం




రద్దీగా వున్న ద్వారకాతిరుమల బస్టాండ్.. శ్రీవారి హుండీల లెక్కింపు

ద్వారకాతిరుమల, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): ఉచిత బస్సు ప్రయాణాలతో పుణ్యక్షేత్రాలు పోటెత్తుతున్నాయి.. కానీ వారి ద్వారా ఆలయాలకు రాబడి ఏమాత్రం పెరగలేదన్నది తేటతెల్లమౌతోంది. ఉమ్మడి జిల్లాలో క్షేత్రాలైన ద్వారకాతిరుమల, మద్ది ఆంజనేయుడి క్షేత్రం, పారిజాత గిరి, వాడపల్లి, భీమవరం మావుళ్లమ్మ, పంచారామ తదితర క్షేత్రాలు ఫ్రీబస్సు ప్రయాణాలు వచ్చిన నాటి నుంచి మహిళా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గతంలో ద్వారకాతిరుమల శ్రీవారి క్షేత్రానికి శని, ఆదివారాలు మినహా మిగిలిన రోజుల్లో భక్తుల రద్దీ సాధారణంగా ఉండేది. మంగళ, శుక్రవారాలైతే మరింతగా అంటే వందల్లోనే భక్తులు ఆలయంలో కన్పించేవారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఆగస్టు 15 నుంచి ప్రారంభమైంది. ఈ మేరకు మంగళ, శుక్రవారాల్లో సైతం ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. వారంతా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలకు తమ స్నేహితులు, బంధువులతో కలిసి జిల్లాలు దాటి మరీ వెళ్లొస్తున్నారు. గత, ఆపై శనివారాలైతే ద్వారకాతిరుమల ఆలయానికి పురుష భక్తుల కంటే మహిళా భక్తులే ఎక్కువగా వచ్చారు. ఆలయ పరిసరాలు, బస్టాండ్ ప్రాంతాలు మహిళలతో పోటెత్తాయి. ఇంతమంది భక్తులు ఆలయానికి వస్తే విపరీతంగా పెరగాల్సిన ఆలయ హుండీల ఆదాయం మాత్రం చిన్నబోతోంది. హుండీల సొమ్ము ఆదాయం చూస్తుంటే మహిళా భక్తుల కారణంగా ఆదాయం ఏ మాత్రం పెరగలేదు. బుధవారం సైతం ఆలయం మహిళా భక్తులతోకళకళలాడింది.

తగ్గిన హుండీల ఆదాయం

గత ఆగస్టు నెల 25న జరిగిన లెక్కింపులో హుండీల ఆదాయం 38 రోజులకు గాను రూ.3.61కోట్లు వచ్చింది. అంటే రోజుకు హుండీల ద్వారా స్వామికి రూ.9.50 లక్షలు వచ్చినట్లే. ఆ తరువాత ఈనెల 24న జరిగిన లెక్కింపులో 31 రోజులకు గాను రూ.2.18 కోట్లు ఆదాయం లభించింది. రోజుకు హుండీల ద్వారా రూ.7.03 లక్షలు వచ్చింది. ఆగస్టు అంతా శ్రావణమాసం కావడం వివాహాలు అధికంగా జరగడంతో మూడున్నర కోట్ల రూపాయల పైబడి ఆదాయం లభించింది. ఈ సెప్టెంబరు మాసం శూన్యమాసం అయినా మహిళా భక్తులు విశేషసంఖ్యలో వచ్చారు అధిక ఆదాయం వస్తుందని అందరూ భావించారు. కానీ 31 రోజులకు రూ.2.18 కోట్లు లభించడంతో ఆదాయంపై మహిళా భక్తుల ప్రభావం కన్పించలేదు. గతేడాది 2024న ఇదే రోజుల్లో సెప్టెంబరు 18న ఆలయ హుండీలు తెరిస్తే 28రోజుకు రూ.2.05 కోట్లు ఆదాయం వచ్చింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే ఆలయాలు.. ఫుల్.. ఆదాయం నిల్‌గా చెప్పొచ్చు.

31 రోజులకు రూ.2.18 కోట్లు

శ్రీవారి ఆలయంలో బుధవారం లెక్కించిన హుండీల ద్వారా ఆదాయం సమకూరింది. 31 రోజుల కాలానికి జరిగిన ఈ లెక్కింపులో స్వామికి నగదు రూపేణా రూ. 2.18 కోట్ల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ఎన్వీ సత్యనారాయణ మూర్తి తెలిపారు. స్థానిక ప్రమోద కల్యాణ మండపం ఆవరణలో అత్యంత భద్రతా ఏర్పాట్ల నడుమ హుండీల లెక్కింపు నిర్వహించారు. ఈ నగదుతోపాటు భక్తులు సమర్పించిన కానుకల రూపేణా 120 గ్రాముల బంగారం, 4.079 కేజీల వెండి లభించిందన్నారు. రద్దయిన పాత నోట్లు రూ. 500(16), 2000(2)తో పాటు విదేశీ కరెన్సీ సైతం అధికంగా లభించింది.

వాహనాల వేలం ద్వారా రూ. 10 లక్షల 38 వేల ఆదాయం

ఏలూరు క్రైం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):ఏలూరు జిల్లా ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో సీజ్ చేసిన వాహనాల వేలం ప్రక్రియ బుధవారం సాయంత్రం నిర్వహించగా రూ.10 లక్షల 38 వేలు వచ్చినట్టు జిల్లా ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం తెలిపారు. ఈ వేలంలో ఏడు గూడ్స్ క్యారియర్లు,ఒక మ్యాక్సీ క్యాబ్, ఒక కాంట్రాక్టు, క్యారేజ్ బస్సు, మూడు ఆటో రిక్షాలు, ఒక ట్రాక్టర్, ఒక ట్రైలర్, ఆరు మోటారు సైకిల్సను రోడ్డువర్తి స్క్రాబ్ కింద వేలం నిర్వహించారు. ఈ వాహనాల వేలం ప్రక్రియ బుధవారం రాత్రి ముగిసింది. మొత్తం 20 వాహనాలకు గాను 10 లక్షల 38 వేల రూపాయలను వేలం ద్వారా రవాణాశాఖ అధికారులు పొందారు. ఈ వాహనాలను అప్పగించే ప్రక్రియ 24 గంటల తర్వాత పూర్తవుతుందని డీటీసీ తెలిపారు.

అనుమతులు లేకుండా ఆల్ట్రా స్కానింగ్ సెంటర్

ఏలూరు క్రైం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): అనధికారికంగా ఓ వైద్యుడు తన ఇంట్లోనే స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి కార్యకలాపాలు సాగిస్తున్నాడు. సమాచారం అందుకున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు చేసి సెంటర్ సీజ్ చేశారు. గతంలో ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో పర్యవేక్షులుగా, ఆసుపత్రిలోని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్ వైద్యుడిగా, ప్రస్తుతం రెడ్ క్రాస్ వైద్యుడిగా వ్యవహరిస్తున్న వర ప్రసాదరావు ఏలూరు అశోక్‌నగర్‌లోని తన నివాసంలో కొంతకాలంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. దీనికి ఎలాంటి అనుమతులు లేవు. గర్భ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నారని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో స్కానింగ్ వ్యవ హారం తన దృష్టికి రావడంతో 23వ తేదీ రాత్రి డీఎం హెచ్‌వో డాక్టర్ పీజే అమృతం తమ సిబ్బందితో వెళ్లి అ క్కడ తనిఖీలు చేశారు. స్కానింగ్‌లు చేస్తున్నారని నిర్ధారణ కావడంతో సీజ్ చేశామని అన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

నిడమర్రు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. మండలంలో పత్తేపురం గ్రామంలో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహానికి మహిళల సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నడిపల్లి రవితేజ ఆధ్వర్యంలో ఈ కుంకుమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు శ్రీనివాసరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.





నిడమర్రు, భీమడోలులో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అమ్మవార్లకు ఘనంగా పూజలు

పెదపాడు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి పూజల్లో భాగంగా బుధవారం దుర్గమ్మ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవ పందిర్ల వద్ద భక్తులు, పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెదపాడులో ప్రసిద్ధి చెందిన గంగానమ్మ దేవాలయం వద్ద భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. రామచంద్రపురంలో పెద్ద సంఖ్యలో భవానీలు దుర్గామాత భజనలతో అలరించారు.

భీమడోలులో ప్రత్యేక పూజలు

భీమడోలు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మూడవ రోజు వైభవంగా జరిగాయి. భీ మడోలు జంక్షన్‌లో ఉన్న శారదా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమడోలు, గుండు గొలను, పూళ్ళ తదితర గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం అమ్మవార్లను అన్నపూర్ణాదేవిగా అలం కరించి పూజలు చేశారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

» ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

దెందులూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ముఖ్య కేంద్రం దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.బుధవారం దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా కలపాల శ్రీహరి, సభ్యులుగా మాణిక్యాలరావు, సునీత, పద్మశాంతిలతో చింతమనేని ప్రమాణం చేయించారు. అనంతరం ఆసుపత్రి అవరణలో సొంత నిధులు రూ.3 లక్షలతో చైర్మన్ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ప్రధాన వైద్యులు సుందరిబాబుతో కలిసి ప్రారంభించారు.టీడీపీ మండలాధ్యక్షుడు మాగంటి మిల్లు బాబు, మోతుకూరి నానిబాబు, బ్యాంక్ అధ్యక్షుడు గారపాటి కొండయ్య చౌదరి, సర్పంచ్ యేసమ్మ, పెనుబోయిన మహేశ్ యాదవ్, పార్టీ మండల కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ, ఇప్పిలి వెంకటేశ్వరరావు, సంపెంగ తిలక్, కొల్లిఫర భాస్కరావు, పర్వతనేని రంగారావు, కలపాల చంద్రశేఖర్, గొంది మురళి, తహసీల్దార్ బత్తుల సుమతి, ఎంపీడీవో భీమరాజు, యలమర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే చింతమనేని

బాలింతకు ఎమ్మెల్యే చింతమనేని పరామర్శ

దెందులూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్లచింతలపూడి గ్రామానికి చెందిన చవల పవన్ కుమార్ భార్య ఇటీవల ఏలూరు సర్వజన ఆసుపత్రిలో మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఏలూరు ఆసుపత్రి వైద్యులు ఆపరేషన్ సక్రమంగా చేయకపోవడంతో బాలింత పరిస్థితి విషమంగా మారడంతో దెందులూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. దీంతో చవల(దివిలి) సుబుద్ధిని పరామర్శించి వివరాలడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్య సేవలందించాలని డాక్టర్ సుందరిబాబుకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఏలూరు ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా సేవలందించే వారిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బంగారు కుటుంబాల సర్వేపై శిక్షణ

భీమడోలు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): భీమడోలు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శికు, సచివాలయం సిబ్బందికి బంగారు కుటుంబాల సర్వేపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో పద్మావతిదేవి అధ్యక్షతన నిర్వహించిన శిక్షణలో సర్వేకు సంబంధించిన ప్రణాళికను వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు, శర్మ పాల్గొన్నారు.



వైద్య శిబిరం పరిశీలిస్తున్న అమృతం

మహిళల ఆరోగ్య సంరక్షణకు చర్యలు

» డీఎంహెచ్‌వో డాక్టర్ అమృతం

పెదవేగి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి(డీఎంఅండ్‌హెచ్‌వో) డాక్టర్ అమృతం తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం భోగాపురంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ అమృతం శిబిరంలో చికిత్స తీసుకుంటున్న మహిళను పరిశీలించారు. డాక్టర్ మల్లిఖార్జున్, సర్పంచ్ దిమ్మిటి నాగమల్లేశ్వరి, ఎంపీటీసీ రవికుమార్, కార్యదర్శి బీహెచ్ఎస్వీ కృష్ణంరాజు, శివబాబు, మట్టా రాజేశ్ పాల్గొన్నారు.

పరీక్షలు చేసి ఉచితంగా మందుల పంపిణీ..

పెదపాడు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, ఇందులో భాగంగానే స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ పేరిట మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను గ్రామాల్లో నిర్వహిస్తున్నట్టు పెదపాడు మండలం తోటగూడేనికి చెందిన కూటమి నాయకులు పెద్దిరెడ్డి రమేశ్ తెలిపారు. తోటగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్యులు చక్రధర్, అనంత్ పాల్‌లు మహిళలు ఆరోగ్య సంరక్షణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యదర్శి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రాము పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

వృత్తి విద్యా కోర్స్‌లపై అవగాహన

పెదవేగి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): వృత్తి విద్యా కోర్సులపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని కొప్పాక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆర్.శైలజ అన్నారు. సర్వశిక్ష అభియాన్ పథకంలో పాఠశాల విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులపై అవగాహన కల్పించారు. కొప్పాక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సచివాలయంలో శిక్షకుడు శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో 12 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం శైలజ మాట్లాడుతూ ఇంటర్న్‌షిప్‌పై అవగాహన అవసరమన్నారు. ఉద్యోగ అవకాశాలను పొందడానికి ఈ శిక్షణ దోహదపడుతుందని హెచ్ఎం శైలజ వివరించారు.


సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, మంత్రి నిమ్మలకు గజమాల


సీఎం చంద్రబాబుకు మహిళల స్వాగతం


ప్రజలకు మంత్రి లోకేశ్ అభివాదం


వధూవరులను ఆశీర్వదిస్తున్న బాలకృష్ణ


హెలీకాప్టర్ దిగి వస్తున్న సీఎం చంద్రబాబు, భువనేశ్వరి

నిరాడంబరుడు నిమ్మల

» సీఎం చంద్రబాబు కితాబు.. రామానాయుడి కుమార్తె వివాహ వేడుక..

» వధూవరులను ఆశీర్వదించిన సీఎం దంపతులు, లోకేశ్

పాలకొల్లు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ, దుర్గాహరిహర సాయి పవన్‌కుమార్‌ల వివాహం బుధవారం పాలకొల్లులో వైభవంగా జరిగింది. వధూవరులను సీఎం చంద్రబాబునాయుడు, భువనేశ్వరి, వారి కుమారుడు మంత్రి లోకేశ్ ఆశీర్వదించారు. అనంతరం వధూవరులు, మంత్రి రామానాయుడు దంపతులతో కలిసి రౌండ్ టేబుల్ చుట్టూ కూర్చుని గంట సేపు ముచ్చటించారు. 'మంత్రి నిమ్మల నిరాడంబరుడికి నిలువెత్తు నిదర్శనం. నిత్యం ప్రజాసేవలో తరించడం, అహర్నిశలు శ్రమించడం ఆయన ఆభరణాలు. జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్‌లు మూసివేసినా పాలకొల్లులో దాతల సహకారంతో ఆయన అన్నా క్యాంటీన్‌లు నిర్వహించడం గొప్ప విషయం' అని చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరికి చెప్పారు. లోకేష్ మాట్లాడుతూ అన్నా క్యాంటీన్‌కి పేదలు ఎవరైనా ఒకరోజు రాకుంటే గుర్తుపెట్టుకుని మరీ అడిగిన వ్యక్తిత్వం ఉన్న మనిషి. దటీజ్ రామానాయుడంటూ ఆయన సేవలను కొనియాడారు. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రు లు గొట్టిపాటి రవికుమార్, నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, గుమ్మడి సంధ్యారాణి, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, పితాని సత్యనారాయణ, ఆరిమిల్లి రాధా కృష్ణ, తోట సీతారామలక్ష్మి, కొత్తపల్లి సుబ్బారాయుడు, పీతల సుజాత, మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు తదితర ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించి, శుభా కాంక్షలు తెలిపారు.

కుమార్తె పెళ్లిలోనూ పసుపు చొక్కానే

తెలుగుదేశం పార్టీ కార్యకర్త నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎదిగిన మంత్రి డాక్టర్ నిమ్మల తన జీవితంలో నిత్యం పార్టీ రంగు పసుపు చొక్కాతోనే కనిపిస్తారు. తన కుమార్తె శ్రీజ వివాహ వేడుక లోను అదే పసుపు చొక్కాతో కనిపించారు. పార్టీ పట్ల ఆయనకున్న అచంచలమైన విశ్వాసానికి ఇది నిదర్శనమని పార్టీ శ్రేణులు, సీఎం సహా పలువురు నేతలు కొనియా డారు. ఇదే సమయంలో పెద్ద సంఖ్యలో వివాహానికి హాజరైన అభిమానులు, పార్టీ శ్రేణులు పసుపు చొక్కాలు, మహిళలు చీరలు ధరించి సీఎం చంద్రబాబు దంపతులను ఆహ్వానించారు. కల్యాణ వేదిక వద్ద సందడి చేశారు.


పెళ్లికుమార్తె శ్రీజతో మాట్లాడుతున్న భువనేశ్వరి.. వధూవరులతో విందు ఆరగిస్తున్న సీఎం దంపతులు, మంత్రి లోకేశ్ తదితరులు



అధ్యక్షా..

అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సమస్యలపై గళమెత్తారు.. ఎవరేమన్నారంటే..

• మహిళల ఉచిత ప్రయాణానికి అనుమతించాలి



రాష్ట్ర సరిహద్దులో వున్న గ్రామాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్-6లోని స్త్రీ శక్తి ఉచిత ప్రయాణం అంతర్రాష్ట్ర పల్లె వెలుగులో అర్హత ఉన్న మహిళలను అనుమతించడం లేదు. సరిహద్దు వరకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలి. చింతలపూడి నియోజకవర్గం తెలంగాణ సరిహద్దులో ఉంది. ఆంధ్ర బస్సుల్లో రాకపోకల్లో సరిహద్దు గ్రామాల్లోని అర్హులైన మహిళలను అనుమతించకపోవడం వల్ల ఉచిత ప్రయాణం ప్రయోజనం నెరవేరడం లేదు. వీటిని అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలి.

- చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్

• ఆక్వా రైతులకు మరిన్ని రాయితీలివ్వాలి



ఆక్వా చట్టం సరళీకృతం చేయడం శుభ పరిణామం. కేంద్రం నుంచి మరిన్ని రాయితీలు పొందడానికి కృషి చేయాలి. రొయ్య రైతులకు నాణ్యమైన సీడ్, మేత, తక్కువ ఖర్చుతో రవాణా ఏర్పాటు చేయాలి. రైతులను కరెంట్ నుంచి సోలార్ వైపు మరలించడానికి రైతు లకు సోలార్ కరెంట్‌పై రాయితీలు ఇవ్వాలని కోరుతున్నా.

- ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

• ఆక్వా చట్టం రైతులకు వరం



చేపల పెంపకపు అభివృద్ధి ప్రాధికార చట్టం 25 సవరణ ఆక్వా రంగానికి మరింత ఊత మిచ్చింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడేవారు. చెరువులు తవ్వుకోవాలంటే సవాలక్ష ఆంక్షలు. ఈ సవరణ ద్వారా రైతులు ఉచితంగా అనుమతులు తీసుకోవచ్చు. దీనివల్ల ఆక్వా రంగం మరింత విస్తరిస్తుంది.

- తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

• సంప్రదాయ పరిశ్రమలను ఆదుకోవాలి



రాష్ట్రంలో సంప్రదాయ పరిశ్రమల ద్వారా అనేక లక్షల మంది కార్మికులు జీవిస్తున్నారు. కొవిడ్ తర్వాత ఆ పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. టెక్స్‌టైల్ రంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా పెరిగిపోయిందని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖను ప్రశ్నించగా సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేస్తున్నట్టు ఆ శాఖ తెలిపింది.

- శాసనమండలి సభ్యుడు వంక రవీంద్రనాథ్

భైరవపట్నం రైల్వే గేటు మూసివేత

కైకలూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):పామర్రు-దిగమర్రు జాతీయ రహదారిలో మండవల్లి మండలం భైరవపట్నం వద్ద ఎల్‌సి నెం. 72వ రైల్వేగేటు మరమ్మతుల కోసం నిలిపివేశారు. బుధవారం ఉదయం నుంచి ఈ నెల 30వ తేది వరకు 7 రోజులపాటు గేటును మూసివేయడంతో వాహనదారులకు పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లేలా సూచనలు చేశారు. కైకలూరు ఏలూరురోడ్డు సెంటర్లో బారికేడ్లు అడ్డుగా పెట్టి వాహనదారులకు దారిమళ్లింపు మార్గాలను సూచించారు. కైకలూరు నుంచి ముదినేపల్లి గుండా గుడివాడ వెళ్లేవారు కైకలూరు మార్కెట్‌యార్డ్ నుంచి కోరుకొల్లు, సింగరాయపాలెం మీదుగా ముదినేపల్లి, గుడివాడ వెళ్లాలని సూచించారు. అలాగే ముదినేపల్లి, కైకలూరు వచ్చే ప్రజలు సింగరాయపాలెం, కోరుకొల్లు మీదుగా కైకలూరు చేరుకోవాలన్నారు.



నేడే మెగా నియామకాలు

» ఏలూరు చేరుకున్న డీఎస్సీ అభ్యర్థులు, సహాయకులు

» 50 ప్రత్యేక బస్సుల్లో వెలగపూడికి ప్రయాణ సౌకర్యం

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఉమ్మడి జిల్లాలో ఎంపికైన మెగా డీఎస్సీ అభ్యర్థులు నియామక పత్రాలు తీసుకునేందుకు వీలుగా బుధవారం ఏలూరు చేరుకున్నారు. ఉమ్మడిపశ్చిమ జిల్లాలో జోనల్ పోస్టులతో సహా మొత్తం 1231 మంది అభ్యర్థులకు గురువారం వెలగపూడిలో నిర్వహించనున్న సభలో ఉద్యోగ నియామక పత్రాలను సీఎం చంద్రబాబు అందజేయనున్నారు. ఈ సభకు హాజరయ్యేందుకు డీఎస్సీ ఉపాధ్యాయ అభ్యర్థులకు ఏలూరులోని 9 పాఠశాలలు/ సంక్షేమ వసతి గృహాల్లో వసతిని జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసింది. అభ్యర్థులు తమ రిసీవింగ్ సెంటర్లకు ఆయా ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రమే చేరుకోగా అధికారులు నమోదు చేసుకుని ఐడీ కార్డులందజేశారు. వివిధ కారణాలతో 34 మంది ముందస్తు అనుమతి తీసుకుని మినహాయింపు పొందగా, మరికొందరు స్థానికులు రిసీవింగ్ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుని గురువారం ఉదయం 6 గంటలకల్లా తిరిగి హాజరయ్యేలా పర్మిషన్ తీసుకుని వెళ్లిపోయారు.

ప్రతి పది బస్సులకో వైద్యాధికారి

రిసీవింగ్ సెంటర్లలో అభ్యర్థులకు వసతి, ఇతర సౌకర్యాలను కల్పించడానికి, పర్యవేక్షించడానికి ప్రతి ఆరుగురు అభ్యర్థులకు ఒక వ్యాయామ విద్య ఉపాధ్యాయుడిని నియమించారు. ప్రతి 25 మంది అభ్యర్థులకు ఎంఈవో, ప్రతి రెండు సెంటర్లకు ఒక ఉప విద్యాశాఖాధికారి చొప్పున విద్యాశాఖ నియమించగా, సెంటర్లలో సౌక ర్యాలను పర్యవేక్షించేందుకుగాను విద్యాశాఖతో సంబంధంలేని పది మంది ప్రత్యేకాధికారులను సెంటర్‌కు ఒకరు చొప్పున కలెక్టర్ వెట్రి సెల్వి నియమించారు. తిరుగు ప్రయాణంలో అందరికీ అనువుగా ఉండేలా అభ్యర్థులను ఏలూరు ఇండోర్ స్టేడియం వద్ద దించేలా ఏర్పాట్లు చేశారు. అక్కడి నుంచి గమ్య స్థానాలకు చేరుకునేందుకు అభ్యర్థులు సొంత ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది.

జడ్పీ చైర్‌పర్సన్‌కు ఆహ్వానం


ఆహ్వానపత్రం అందజేస్తున్న డీఈవో

ఏలూరు సిటీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీ- 2025లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు నియా మక పత్రాలు అందజేసే కార్యక్రమానికి రావాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్‌కు జిల్లా విద్యాశాఖాధికారి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమానికి ఆహ్వానం రావటం సంతోషంగా ఉందని జడ్పీ చైర్‌పర్సన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వెబ్‌సైట్‌లో వైద్య ఉద్యోగార్థుల మెరిట్ జాబితా

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో జాతీయ ఆరోగ్య పథకం(ఎన్‌హెచ్‌ఎం) కింద కాంట్రాక్టు/ అవుట్ సోర్సింగ్ విధానంలో ఏడాది కాలపరిమితికి భర్తీచేయతల పెట్టిన 6 డేటా ఎంట్రీ ఆపరేటర్, 4 ఎల్జీఎస్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్టును జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు డీఎంహెచ్‌వో డాక్టర్ పీజే అమృతం ఒక ప్రకటనలో తెలిపారు. జాబితా రిమార్క్స్ కాలమ్‌లో నిర్దేశిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను సంబంధిత అభ్యర్థులు ఈ నెల 27లోగా ఏలూరు డీఎంహెచ్‌వో కార్యాలయంలో సమర్పించేందుకు అవకాశం ఇస్తున్నట్టు, గడువులోగా అందజేయని అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోబోమని తెలిపారు.

7న ఏపీటీఎఫ్ చలో విజయవాడ


మాట్లాడుతున్న సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి

ఏలూరు అర్బన్, సెప్టెంబరు 24 (ఆంధ్ర జ్యోతి): పెండింగ్ డీఏలను దసరా పండుగ సందర్భంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అక్టోబరు 7న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమానికి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలిరావాలని ఏపీటీఎఫ్-1938 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నిర్వహించిన విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణమే పీఆర్సీని, చైర్మన్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. వెంటనే 30 శాతం ఇంటెరిమ్ రిలీఫ్ (ఐఆర్)ను ప్రకటించాలని కోరారు. గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై బనాయించిన కేసులను రద్దుచేయడానికి సీఎం ప్రత్యేక చొరవతీసుకోవాలని సంఘ నాయకుడు కృష్ణ డిమాండ్ చేశారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న నాగహనుమాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ప్రతినిధులు

నాగహనుమాన్ కంపెనీకి 'బీకే గొయెంకా' అవార్డు

దెందులూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): దెందులూరులోని నాగహనుమాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు అరుదైన గౌరవం దక్కింది. సాల్వెంట్ వెజిటేబుల్ ఆయిల్ ఇండస్ట్రీస్ ట్రేడ్ అసోసియేషన్ సమావేశం ముంబైలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో నాగహనుమాన్ కంపెనీకి దేశంలోనే అత్యున్నతమైన బీకే.గొయెంకా (ఎస్ఈఏ) అవార్డును అసోసియేషన్ అందజేసింది. దేశంలోనే అత్యధిక వేగంగా నాణ్యమైన రిఫైన్డ్ బ్రాన్ ఆయిల్ ఉత్పత్తి చేసినందుకు ఈ ప్రథమ శ్రేణి అవార్డు దక్కిందని చైర్మన్ నూకల రామకృష్ణ తెలిపారు. బుధవారం కంపెనీ చైర్మన్ నూకల రామకృష్ణ, డైరెక్టర్లు నూకల లక్ష్మణరావు, నూకల బాలాజీ, వైస్ చైర్మన్ గురుశేఖర్, టెక్నికల్ డైరెక్టర్ టి.భాస్కర్‌లు ఈ అవార్డును అందుకున్నారు. కంపెనీ యాజమాన్యం మాట్లాడుతూ తమ సంస్థ ఆయిల్, చేపలు, రొయ్యల ఫీడ్, పాలిమర్ బాక్స్‌లు, రైస్ మిల్లింగ్‌లలో నాణ్యతను పాటిస్తున్నట్టు తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు, సిబ్బందికి ఈ అవార్డును అంకితమిస్తున్నట్టు తెలిపింది.


మునిసిపల్ ఆర్డీ నాగ నరసింహారావుకు మొక్క అందిస్తున్న రామ్‌కుమార్

'ప్రజలకు సత్వర సేవలందించాలి'

తణుకు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):ప్రజలకు అవసరమైన సేవలను సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం రీజనల్ డైరెక్టర్, కం అప్పిలేట్ కమిషనర్ సీహెచ్. నాగ నరసింహారావు చెప్పారు. బుధవారం తణుకు మునిసిపల్ కార్యాలయంలోని ఉమ్మడి జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లతో పలు అభివృద్ధి పనులు, పుర సేవలు అమలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పుర ప్రజల కోసం తీసుకొచ్చిన పలు యాప్‌లు వినియోగంపై అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ టి.రామ్‌కుమార్‌తోపాటు ఉమ్మడి జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైం సమాచారం

వేర్వేరు చోట్ల ఐదుగురి మృతి

ఉమ్మడి పశ్చిమ జిల్లాలో బుధవారం వేర్వేరుచోట్ల మొత్తం ఐదుగురు మృతి చెందారు. భార్యపై కోపంతో వృద్ధుడు, అప్పుల బాధతో ఒకరు, మిల్లులో పనిచేస్తూ ప్రమాదవ శాత్తు ఒకరు, రహదారి ప్రమాదంలో గిరిజన మహిళ, బ్రిడ్జి పై నుంచి పడి ఒకరు మృతి చెందారు.

భార్యపై కోపంతో వృద్ధుడి ఆత్మహత్య

ఏలూరు క్రైం/కామవరపుకోట, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి):భార్యపై కోపంతో ఒక వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కామవరపుకోట మండలం జీలకర్రగూడెం గ్రామానికి చెందిన పోతురాజు సూర్యనారాయణ(70) అతిగా మద్యంతాగుతూ తరచూ భార్యతో గొడవ పడుతూ ఉంటాడు. ప్రతిసారి తాను ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తూ ఉండేవాడు. ఈ నెల 23న మద్యం తాగి వచ్చి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి బయటకు వెళ్లి పురుగుల మందుతాగి వచ్చాడు. అతడి పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

అప్పుల బాధతో ఒకరు..

ఏలూరు క్రైం, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నూజివీడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన కె.రాజశేఖర్(35) ఇంటి నిర్మాణం కోసం ఐదున్నర లక్షల రూపాయలు అప్పు చేశాడు. అది తీర్చే మార్గం కానరాక ఈనెల 23న పురుగుల మందు తాగాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

మిల్లులో పనిచేసే వ్యక్తి మృతి

పెనుగొండ, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): పెనుగొండలో సుబ్రహ్మణ్యం రైస్‌మిల్లులో పనిచేసే కార్మికుడు మృతి చెందినట్టు హెడ్ కానిస్టేబుల్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. ఇరగవరం మండలం ఐతంపూడి గ్రామానికి చెందిన దంపనబోయిన నాగేశ్వరరావు(50) మంగళవారం రైస్ మిల్లులో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు పడిపోయి తీవ్రంగా గాయపడడంతో స్థానిక సీహెచ్‌సీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరేసరికి ప్రాణాలు విడిచినట్టు వైద్యులు నిర్ధారించారన్నారు. పెనుగొండ రైస్ మిల్లులో 15 ఏళ్ల నుంచి పనిచేస్తున్నారు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అతడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. బుధవారం పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు హెచ్‌సీ తెలిపారు.

గిరిజన మహిళ మృతి

కుక్కునూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లకుంట గ్రామానికి చెందిన పూణెం హుస్సేన్ (52) అనే గిరిజన మహిళ రహదారి ప్రమాదంలో మృతి చెందింది. కుమారుడు పూణెం రాము ద్విచక్రవాహనంపై ఆమె ప్రయాణిస్తుండగా తెలంగాణలోని సీతాయిగూడెం గ్రామ సమీపంలో ద్విచక్రవాహనం ప్రమాదానికి గురైంది. తీవ్రంగా గాయపడిన ఆమెను అటువైపుగా వస్తున్న తెలంగాణలోని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే స్పందించి ఆమెను వైద్యశాలకు తరలించారు. ఈ క్రమంలో కొత్తగూడెంలో వైద్యచికిత్స పొందుతూ మృతి చెందింది. మృతి చెందిన కుటుంబాన్ని స్థానిక టీడీపీ నాయకులు ములిశెట్టి నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, జనసేన అధ్యక్షుడు ఎం. యుగంధర్ పరామర్శించారు.

ప్రత్తిపాడు బ్రిడ్జిపై నుంచి పడి ఒకరి మృతి

తాడేపల్లిగూడెం రూరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెంటపాడు మండలం ప్రత్తిపాడు బ్రిడ్జిపై నుంచి ఓ వ్యక్తి పడి మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలివి.. తాడేపల్లిగూడెంలోని టిడ్కో ఇంటిలో నివాసం ఉంటున్న పాతగొలుసు రాజేష్‌బాబు(42) ఫుడ్స్ ఫ్యాక్టస్‌లో పనిచేస్తుంటాడు. మంగళవారం రాత్రి ఎనిమిది గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్తున్నానని భార్యతో చెప్పి బయటకు వచ్చాడు. అనంతరం బ్రిడ్జిపై నుంచి పడిపోయినట్టు సమాచారం. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశామని పెంటపాడు హెచ్‌సీ వెంకటేశ్వరరావు తెలిపారు.

ఒకరి మరణానికి కారణమైన వ్యక్తికి ఐదేళ్ల జైలు

సహకరించిన భార్యకు జరిమానా

ఏలూరు క్రైం : ఓ వ్యక్తిపై దాడి చేసి అతడి మృతికి కారణమైన ప్రధాన ముద్దాయికి ఐదేళ్ల జైలు శిక్ష, సహకరించిన అతడి భార్యకు రూ.5వేలు జరిమానా విధిస్తూ ఏలూరు జిల్లా రెండో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని బుధవారం తీర్పునిచ్చారు. టి.నరసాపురం మండలం బొర్రంపాలెం హైస్కూలు రోడ్డులో రాయల వీరయ్య(64) తన భార్యతో చిన్న కుమారుడైన నానితో కలిసి ఉంటున్నారు. నానికి జంగారెడ్డిగూడెంకు చెందిన పద్మతో వివాహమైంది. ఈ క్రమంలో నాని ఇంటి ఎదురుగా నివాసముంటున్న పి.వెంకటరమణతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈవిషయంలో తరచూ గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ ఘటన జరగడానికి నాలుగు నెలల ముందు పద్మ జంగారెడ్డిగూడెంలోని తన పుట్టింటికి వెళ్లిపోయింది. అయినా వెంకటరమణ జంగారెడ్డిగూడెం వెళ్లేవాడు. ఈక్రమంలో 2015 జనవరి 15న సంక్రాంతి పండుగ నేపథ్యంలో వీరయ్య తన ఇంటి వద్ద బంధు వులతో కలిసి పిండివంటలు చేసుకుంటూ పండుగ సమయంలో పిల్లలను ఇంటి వద్ద లేకుండా చేసిందని తన కోడలు పద్మను తిడుతుండగా ఇంటి ముందే ఉన్న వెంకటరమణ కల్పించుకుని గొడవపడ్డాడు. ఇద్దరి మధ్య వాగ్వివాదం పెరగడంతో వెంకట రమణ వీరయ్యపై దాడి చేశాడు. వెంకటరమణ భార్య.. భర్తతో కలిసి వీరయ్యపై దాడికి దిగింది. ఆ మరుసటి రోజున కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ వీరయ్య మృతి చెందాడు. ఈ కేసు ఏలూరులోని రెండో అదనపు సెషన్స్ కోర్టులో నేరం రుజువైనందున ముద్దాయి వెంకటరమణకు ఐదేళ్ల జైలు, నేరానికి సహకరించిన అతని భార్య వెంకటలక్ష్మికి రూ. 5 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఇందిరా ప్రియదర్శిని బుధవారం తీర్పునిచ్చారు.

వృద్ధురాలిపై సైబర్ నేరగాళ్ల వల

» రూ. 51 లక్షలు అపహరణ

ఏలూరు క్రైం : వృద్ధ మహిళను డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు మోసం చేసి ఆమె వద్ద నుంచి రూ.51 లక్షలను అపహరించిన ఘటన ఏలూరులో జరిగింది. వివరాలివి.. ఏలూరు ఆర్‌ఆర్‌పేటకు చెందిన ఒక వృద్ధురాలు(66) భర్తతో కలిసి జీవిస్తున్నారు. గతంలో న్యాయవాదిగా వృత్తిని కొనసాగించారు. వీరి పిల్లలు విదేశాల్లో సెటిల్ అయ్యారు. ఆ వృద్ధురాలు గ్రీన్‌కార్డు హోల్డర్. ఈ నెల 13న గుర్తు తెలియని వ్యక్తి ఆమెకు ఫోన్‌చేసి మీ ఆధార్ నంబర్‌పై సిమ్ కొనుగోలు చేసి అసాంఘిక కార్యక్రమాలను వినియోగిస్తున్నారని ఫిర్యాదులు అందాయని తెలిపారు. అనంతరం వీడియో కాల్స్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ దుస్తుల్లో ఉన్న ఒక వ్యక్తి తాను బెంగళూరుకు చెందిన పోలీసు అధికారులమని మీపై ముంబై ప్రాంతంలో బ్యాంకు ఖాతాలు ఉన్నాయని వాటి ద్వారా నేరస్తులకు నగదు బదిలీ అయిందని మీపై కేసులు నమోదయ్యాయని బెదిరించి, వాటికి సంబంధించిన నకిలీ పత్రాలను వాట్సాప్ ద్వారా ఆమెకు షేర్ చేశాడు. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేస్తున్నామని తెలిపారు. ఆ వృద్ధురాలు బయట పడేయమని వారిని కోరగా.. ఆమె నుంచి ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు దఫదఫాలుగా అక్షరాల 51 లక్షల రూపాయలను సైబర్ నేరగాళ్ల అకౌంట్లకు చెల్లించారు. చివరకు తాను మోసపోయానని బుధవారం ఏలూరు టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. టూ టౌన్ సీఐ అశోక్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కె.కోట ఆర్ఐగా భవాని

కామవరపుకోట, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బి.హెచ్.భవాని బుధవారం బాధ్యతలు స్వీకరించారు. భవాని ఏలూరులోని డివిజినల్ డిప్యూటీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతి బదిలీపై కామవరపుకోట ఆర్ఐగా నియామకమయ్యారు. ఆర్ఐ మాట్లాడుతూ శక్తివంచన లేకుండా సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు. ఈ మేరకు తహసీల్దార్ గెడ్డం ఎలీషాకు జాయినింగ్ రిపోర్టు అందజేశారు.


జాయినింగ్ రిపోర్టు అందజేస్తున్న భవానీ

ధర్మాజీగూడెం మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం

లింగపాలెం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): ధర్మాజీగూడెం పీహెచ్‌సీలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ నిఖితల ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కంటి డాక్టర్ డాక్టర్ వివేక్‌వర్ధన్, గైనకాలజిస్ట్ డాక్టర్‌కు రమ్య, డెంటిస్ట్ డాక్టర్ రమా విజయానంద్‌లు వైద్య సేవలందించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, గర్భిణులు, కిశోరబాలికల కోసం ఈ వైద్యశిబిరం నిర్వహించినట్టు పీహెచ్‌సీ వైద్యులు తెలిపారు.



ఘనంగా దసరా మహోత్సవాలు


పంచహారతి ఇస్తున్న దృశ్యం


అన్నపూర్ణగా గంగానమ్మ

బుట్టాయగూడెం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): అడవి బిడ్డల ఆరాధ్య దైవం శ్రీ గుబ్బల మంగమ్మతల్లిని దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ కమిటీవారు రకరకాల గాసులతో ప్రత్యేక అలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా మహోత్సవాలను పురస్కరించుకు ని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ బు ధవారం శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

వెండి పంచ హారతి బహూకరణ

కామవరపుకోట, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీలక్ష్మీ హయగ్రీవ లలితా పీఠంలో

ప్రత్యేక అలంకరణలో అమ్మవార్లు దర్శనం

జరుగుతున్న దేవీనవ రాత్రుల్లో భాగంగా బుధవారం లలితా పరమేశ్వరి అమ్మ వారికి స్థానిక కడించర్ల విశాలిగుప్త వెండి పంచహారతి పరికరాన్ని పీఠం వ్యవస్థాపకులు సుదర్శనం రామదుర్గ కుమారాచార్యులు (దుర్గబాబు)కు అందచేశారు. తొలుత అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అ నంతరం అమ్మవారి సన్నిధిలో ఏర్పాటు చేశారు. అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. పీఠం వ్యవస్థాపకులు దుర్గబాబు, సత్య శ్రీనివాసాచార్యులు భక్తులతో పూజలు చేయించారు.

అన్నపూర్ణగా అమ్మవారు

చింతలపూడి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మూడవ రోజు దివాణం వీధిలో దుర్గాదేవికి అన్నపూర్ణాదేవిగా అలంకరణ జరిపారు. సాయంత్రం దుర్గామహిళా మండలిచే లలితా పారాయణం నిర్వహించారు. వేగిలింగేశ్వరస్వామి ఆలయం, విశ్వనాథ మఠంలో పూజలు ఘనంగా జరిగాయి.

అన్నపూర్ణ దేవిగా అమ్మవార్లు

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి మహోత్సవాలు బుధవారంతో మూడవ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ కాశీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయంలో జరిగిన కుంకుమ పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ టివిఎ.తారకం తెలిపారు.అలాగే స్థానిక శ్రీ గంగానమ్మ అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారికి తిరుచానూరు పద్మావతి అమ్మవారికి జరిగే విధంగా ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు వివిధ పుష్పాలతో పట్టణ వీధుల్లో గ్రామోత్సవం నిర్వహించి అనంతరం పుష్పయాగం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కలగర వీర్రాజు తెలిపారు.స్థానిక నూకాలమ్మ అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వారణాసిలోని అన్నపూర్ణా దేవికి జరిగే విధంగా 108 కిలోల బియ్యంతో అమ్మవారికి అహోషేకం నిర్వహించినట్టు ఆలయ చైర్మన్ రాజాన పండు తెలిపారు.


జంగారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్న పుష్పయాగం


ఎమ్మెల్యే రోషన్ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

టీడీపీలో వైసీపీ కార్యకర్తల చేరిక

జంగారెడ్డిగూడెం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై పలు పార్టీలకు చెందినవారు టీడీపీలో చేరుతున్నారని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తిరుమలాపురం టీడీపీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి వెలగల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 13 మంది కార్యకర్తలు విజయవాడలోని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఇంటి వద్ద టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.





ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేయాలంటూ నిరసన


వంటావార్పు నిర్వహిస్తున్న నిరసనకారులు

కామవరపుకోట, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): స్థానిక పంచాయతీలోని కొండగూడెం గ్రామంలో తరతరాలుగా నివాసం ఉంటున్న నాయక కులస్థులకు ఎస్టీ సర్టిఫికెట్లు అందజేయాలని కోరుతూ గత మూడ్రోజులుగా తహసీల్దార్ కార్యాలయం వద్ద నాయక కులస్థులు పెద్ద సంఖ్యలో నిరసన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆందోళనను మరింత ఉధృతం చేయాలని నాయక కులస్థులు బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పుతో వినూత్న నిరసన తెలిపారు. ఈ ఆందోళనకు ఏఎంసీ మాజీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబులు మద్దతు ప్రకటించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ గెడ్డం ఎలీషాకు అందజేశారు.


పత్రాలు అందజేస్తున్న పీవో రాములు

స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతుల పత్రాల అందజేత

బుట్టాయగూడెం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): కె.ఆర్.పురం ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వి.పద్మిని(కోయరాజమండ్రి), ఎం.వి. గిరిబాబు(మర్రిగూడెం), కె.వెంకయ్య (తెల్లంవారి గూడెం), బి.రామదాసు (బోడిగూడెం)లకు పీజీ హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందారు. వీరికి బుధవారం పీవో కె.రాములు నాయక్ ప్రమోషన్ పత్రాలను అందజేశారు. విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని పీవో సూచించారు. ఇన్‌చార్జి డీడీ శ్రీవిద్య, సూపరింటెండెంట్ సృజన, సిబ్బంది పాల్గొన్నారు.



పంచాయతీ కార్యాలయం తనిఖీ

» పారిశుధ్యంపై సిబ్బందికి సూచనలు

లింగపాలెం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని మఠంగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని డీపీవో కె.అనూరాధ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వామిత్వ సర్వే వేగవంతం చెయ్యాలని, గ్రామంలో పారిశుధ్య పనులను ప్రతిరోజూ చేపట్టాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చెయ్యాలని సూచించారు. ప్రతిరోజూ ఇంటింటా తిరిగి తడిచెత్త-పొడిచెత్త వేరువేరుగా చెత్త సేకరించాలని ఆ చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది ఉన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న అనూరాధ





సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తాం


సత్యనారాయణ రాజు

జీలుగుమిల్లి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): జీలుగుమిల్లి సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు అన్నారు. బుధవారం సొసైటీ జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ సొసైటీ పరిధిలో జీలుగుమిల్లి, కామయ్యపాలెం, రాచన్నగూడెం, పి.అంకంపాలెం, అంకన్నగూడెం పంచాయితీలకు చెందిన సుమారు 23 గ్రామాల పరిధిలో 1500 మంది రైతులు సొసైటీ ఖాతాదారులుగా ఉన్నారు. ప్రస్తుతం సొసైటీ సుమారు 10కోట్ల లావాదేవీలతో పనిచేస్తుంది. రైతులు చెల్లించాల్సిన రుణాలు రికవరీ చేసి సొసైటీ సంబంధించిన అన్ని రకాల ఆర్థిక లావాదేవీల్లో ముందంజలో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే డీసీసీబీ జిల్లా చైర్మన్ గన్ని వీరాంజనేయులు దృష్టికి సమస్యను తీసుకెళతామన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా పెట్టుబడి సాయంగా రుణాలు మంజూరు చేస్తామని సత్యనారాయణ రాజు అన్నారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, కమిటీ సభ్యులు వనమ వెంకటేశ్వరావు, వెలగల అజయ్, ఇన్‌చార్జి సెక్రటరీ డి.జ్యోతిర్మయి ఉన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి..

టి.నర్సాపురం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి సొసైటీల ద్వారా కృషి చేస్తానని మధ్యాహ్నపువారిగూడెం సొసైటీ చైర్‌పర్సన్ అడపా నాగరాజు తెలిపారు. స్థానిక సొసైటీ ఆవరణలో మహాజనసభ అడపా నాగరాజు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ 1951లో స్థాపించబడి దినదినాభివృద్ధి చెందుతూ 75 వసంతాలు పూర్తి చేసుకుని ప్రగతి పథంలో నడుస్తోందన్నారు. సొసైటీ 2218మంది సభ్యులతో 2.97కోట్లు షేర్ ధనం కలిగి ఉందన్నారు. నూతనంగా పెట్రోల్ బంకు, మినీ కల్యాణ మండపం ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్టు ఆయన తెలిపారు. సంఘ బడ్జేట్‌ను సీఈవో భుజంగరావు ప్రవేశపెట్టారు. సొసైటీ చైర్‌పర్సన్ దాసరి నాగదుర్గారావు, ఎంపీటీసీ ఆళ్ల బాలాజీ పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా సొసైటీ అభివృద్ధి

ప్రణాళికబద్ధంగా సొసైటీని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని కె.జగ్గవరం సొసైటీ చైర్‌పర్సన్ బొంతు సత్యనారాయణ తెలిపారు. స్థానిక సొసైటీ ఆవరణలో మహాజన సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. కె.జగ్గవరం గ్రామంలో గొడౌన్ రిపేరు, అల్లంచర్లరాజుపాలెం పంచాయతీలో నూతనంగా గొడౌన్ నిర్మాణం, వాటర్‌ప్లాంట్, గుడ్లపల్లిలో గొడౌన్‌కు ప్రహరి నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. రాజుపోతేపల్లి అడ్డరోడ్డు వద్ద ఉన్న సొసైటీ పెట్రోల్ బంకు వద్ద వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నట్టు తెలిపారు. ఆయిల్‌పామ్ రైతులకు సొసైటీ ద్వారా ఎకరాకు రూ.లక్ష చొప్పున ఒక్కో రైతుకు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు రుణాలు అందించడానికి కృషి చేస్తామన్నారు. సంఘ బడ్జెట్‌ను సీఈవో వీరవెంకటయ్య ప్రవేశపెట్టారు. కామవరపుకోట డీసీసీబీ మేనేజర్ నాగేంద్రబాబు, పర్సన్ పొలిమేర వెంకటేశ్వరరావు,అగ్నిపర్తి భిక్షమయ్య, వి.గంగాధరరావు, బి.అంజిబాబు పాల్గొన్నారు.


సింగగూడెంలో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్

సింగగూడెం సొసైటీలో తీర్మానాలు..

లింగపాలెం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగగూడెం సొసైటీలో చైర్మన్ మోరంపూడి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. సొసైటీలో జమాఖర్చుల ఆమోదం, త్రిసభ్య కమిటీ ఆమోదించిన తీర్మానాలపై సభ్యులు, రైతులతో చర్చించారు. సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు, డైరెక్టర్‌లు వి.భాస్కరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


మధ్యాహ్నపువారిగూడెం, కె.జగ్గవరంలో మాట్లాడుతున్న చైర్మన్లు













నూజివీడులో ప్రస్థాన సాధన

నూజివీడు టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):నూజివీడు సంగం కాంప్లెక్స్‌లో శరన్నవరాత్రులను పురస్కరించుకుని ఆధ్యాత్మిక విశ్వగురువు సైంటిఫిక్ సెయింట్ గురు విశ్వస్ఫూర్తి భక్త బృందం ఆధ్వర్యంలో ప్రస్థాన సాధన నిర్వహించారు. యోగా, ప్రాణాయామం, ధ్యాన విధానంపై శిక్షణ ఇచ్చారు. స్ఫూర్తి కుటుంబ ట్రస్ట్ పబ్లిసిటీ ఎగ్జిక్యూటివ్ టీవీఎస్ ప్రసాద్, ప్రతినిధులు కేవీ రమేష్‌కృష్ణ, అనిల్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పని గంటల పెంపును నిరసిస్తూ కార్మికుల ఆందోళన

నూజివీడు టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి):పనిగంటల పెంపును ఉప సంహరించుకోవాలని కోరుతూ తుక్కులూరు గ్రామంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికచట్టాలను లేబర్ కోడ్‌లుగామార్చి కేంద్రప్రభుత్వం పనిగంటలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం దుర్మార్గం అన్నారు. కార్మికులు బలరామ్, వరప్రసాద్, కామేశ్వరరావు, నారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్వనిధి పథకంతో అభివృద్ధి చెందాలి

మెప్మా మిషన్ డైరెక్టర్ తేజ్‌భరత్

నూజివీడు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పీఎం స్వనిధి పథకంతో చిరు వ్యాపారులు రుణాలను పొంది తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని, మెప్మా మిషన్ డైరెక్టర్ ఎస్.తేజ్‌భరత్ అన్నారు. నూజివీడు మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాలు, వీధి వ్యాపారులకు ఏలూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా పీఎం స్వనిధి కార్యక్రమం అమలుకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఆయన వీధి వ్యాపారులు, అధికారులు, మహిళా సంఘాలతో సమావేశం అయ్యారు. వ్యాపారాల నిర్వహణ, రుణపరపతి తీసుకునే సమయంలో డిజిటల్ అగ్రిగేటర్లు ఉండేలా చూసుకోవాలన్నారు. వ్యాపార అభివృద్ధి చేసుకోవాల్సిన వారు మూడుకేటగిరిల్లో రుణాలను పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా మొత్తం 9 మంది బ్యాంకర్లు రుణ మేళాను నిర్వహించి, రుణ అర్జీలను స్వీకరించారు. పలు పథకాలపై అవగాహన కల్పించారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.మాధవి, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి, లీడ్‌బ్యాంకు మేనేజరు నీలాద్రి, టౌన్ వెండింగ్ కమిటీసభ్యులు సిహెచ్ మహాలక్ష్మి, సిటీ మిషన్ మేనేజరు లక్ష్మిపార్వతి తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు మంత్రి రూ.3 లక్షల వితరణ


సొమ్ము అందజేస్తున్న మంత్రి పార్థసారథి తనయుడు

నూజివీడు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా మైసూరుగా పేరుగాంచిన నూజివీడు దసరా ఉత్సవాల నిర్వహణకు రాష్ట్ర మంత్రి పార్థసారథి తన సొంత నిధుల నుంచి రూ.3 లక్షలను అమ్మవారి కోటమహిషాసుర మర్ధిని ఆలయానికి వితరణగా అందించారు. మంత్రి పార్థసారధి తనయుడు కొలుసు నితిన్‌కృష్ణ అమ్మవారి ఆలయాన్ని బుధవారం సందర్శించి పూజలు చేశారు. అనంతరం దేవదాయశాఖ అధికారులకు రూ.3 లక్షల నగదును నూజివీడు మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, పుర్రప్రముఖులు వి.రామకృష్ణ, నూజివీడు పట్టణ టీడీపీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్, కోఆప్షన్ సభ్యులు రామిశెట్టి మురళీకృష్ణల సమక్షంలో దేవదాయశాఖ అధికారులకు అందించారు.

నూజివీడును విలీనం చేసే వరకు విశ్రమించం


విలేకరులతో మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ నాయకులు

నూజివీడు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో విలీనం చేసే వరకు విశ్రమించేది లేదని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఇందుపల్లి సత్యప్రకాష్ అన్నారు. బుధవారం ఆయన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రమేష్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ నూజివీడును ఎన్టీఆర్‌జిల్లాలో విలీనం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని నిరసనకు పిలుపునిచ్చిన సందర్భంలో మంత్రి పార్థసారథికి కొందరు తమపై వ్యతిరేకంగా చెప్పడంతో అనుకోని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అయితే తమ డిమాండ్‌ను మంత్రికి పూర్తిగా వివరించగా చొరవ తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారన్నారు. కమిటీతో సమావేశమైన అనంతరం ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి తమ ఆందోళన, నూజివీడు సాధన అంశం ముడిపడి ఉందన్నారు.


బలివే ఆలయ నూతన ధర్మకర్తల మండలిని అభినందిస్తున్న నితిన్ కృష్ణ

బలివే ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారంలో నితిన్ కృష్ణ

ముసునూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బలివే రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అంతా కలిసి కృషి చేయాలని టీడీపీ యువ నాయకుడు, నితిన్ సాయి సంస్థ అధినేత కొలుసు నితిన్ కృష్ణ కోరారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఛైర్మన్‌గా ఎన్నికైన కాట్రేనిపాడుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బొమ్మకంటి శ్యామలరావుతోపాటు ధర్మకర్తలుగా ఎస్.వెంకట సాయికృష్ణ, జి.గురునాథం, జి.వెంకటేశ్వర రావు, జి.కనకమ్మ, ఎ.మల్లిక, ఎన్.నాగదుర్గ, డి.పద్మావతి, కె.అన్నవరం, పి.నాగేశ్వరరావుతో పాటు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి అరుణ భాస్కరరావు దేవదాయ ధర్మదాయ శాఖ గన్నవరం తనిఖీదారు అనూరాధ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ఛైర్మన్, సభ్యులకు నితిన్ కృష్ణ అభినందించి సత్కరించారు. ఆలయ అభివృద్ధికి, ఉత్సవాల నిర్వహణకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని, నూతన కమిటీ సమన్వయంతో పనిచేసి ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సేవలను అందించాలని నితిన్ కృష్ణ కోరారు. రామలింగేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి నూతన ఛైర్మన్, సభ్యులు, నితిన్ కృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించగా, వీరికి ఆలయ ఈవో పామర్తి సీతారామయ్య తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు ఛైర్మన్, సభ్యులకు పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి

ముసునూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ యువ నాయకుడు కొలుసు నితిన్ కృష్ణ అన్నారు. స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా బుధవారం గుడిపాడులో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్, వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించి ఆయన కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. రమణక్కపేట పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రమ్య సుమారు 230మంది మహిళలు, వృద్ధులకు వివిధ వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజధాని నిర్మాణానికి సచివాలయ సిబ్బంది విరాళం

ముదినేపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం సింగరాయపాలెం గ్రామ సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు రాజధాని నిర్మాణానికి తమ వంతు విరాళాలను పంపారు. రూ. 116లు విరాళం ఇద్దాం- అమరావతికి జీవం పోద్దాం అన్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి పిలుపునకు స్పందించి సచివాలయ కార్యదర్శితో పాటు 12 మంది సిబ్బంది రూ. 1500 విరాళాన్ని వైష్ణవి తండ్రి డాక్టర్ మనోజ్ సమక్షంలో ఏపీసీఆర్‌డీఏ బ్యాంకు అకౌంటుకు బుధవారం పంపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	120, 129, 140
చికెన్ విత్ స్కిన్	230
చికెన్ స్కిన్‌లెస్	240

నెక్ కోడి గుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.475


కోటపాడులో బురద కయ్యగా ప్రధాన రహదారి


పెయ్యేరు - దాకరం మధ్య డొంక రోడ్డులా లింకు రోడ్డు

రోడ్లు.. పాట్లు

» బురదకయ్యగా కోటపాడు ప్రధాన రహదారి
» డొంకలా పంచాయతీ లింకు రోడ్డు

చాట్రాయి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోటపాడులో ప్రధాన రహదారి గోతులమయమై, బురద కయ్యగా మారటంతో ప్రజలు, వాహన చోదకులు నరకయాతన అనుభవిస్తున్నారు. గ్రామంలో డ్రెయిన్లు లేకపోవటం, కచ్చా డ్రెయిన్లు పూడుకుపోవటంతో వర్షం నీరు రోడ్లపై నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. వాహనాల తాకిడికి భారీ గోతులు ఏర్పడి, ఈ గోతులు రోజురోజుకు పెద్దవి అవుతున్నాయి. ఈ గోతుల్లో వర్షం నీరు, ఇళ్ళలో వాడిన మురుగునీరు నిలిచి అపరిశుభ్రత తాండవిస్తున్నది. విద్యార్థులు ఈ మురుగునీటిలో నడుచుకుంటూ పాఠశాలలకు వెళ్ళి వస్తున్నారని, దోమలు, ఈగలతో వ్యాధుల బారిన పడుతున్నామని, ఉన్నతాధికారులు స్పం దించి రహదారులకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

డొంక రోడ్డులా..

ముదినేపల్లి: ముదినేపల్లి మండలం పెయ్యేరు - దాకరం గ్రామాల మధ్య ఉన్న పంచాయతీ లింకు రోడ్డు డొంకలాగే మిగిలిపోయింది. రెండు గ్రామాల ప్రజలకు కాలినడకకు మాత్రమే ఉపయోగపడుతోంది తప్ప వాహనాల రాకపోకలకు అనువుగా లేదు. సుమారు కిలోమీటరు దూరంమే ఉన్న ఈ డొంక రోడ్డును అభివృద్ధి చేసి ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపర్చే విధంగా పాలకులు కానీ, అధికారులు కానీ ఏళ్ల తరబడి దృష్టి పెట్టడంలేదు. వర్షాకాలం ఈ డొంక రోడ్డు ముంపునకు గురైతే ప్రజలు నడిచి వెళ్లే అవకాశం కూడా లేక రెండు గ్రామాల ప్రజలు నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరం చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తున్నది. నిత్యం పెయ్యేరు, దాకరం గ్రామాల ప్రజలు వ్యవసాయ పనులకు వెళుతూనే ఉంటారు. ముఖ్యంగా ఎస్సీ ఏరి యా వాసులకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతున్నది. రైతులకు మరింత ప్రయోజనం కలిగించే ఈ డొంక రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని పెయ్యేరు, దాకరం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

భైరవపట్నం రైల్వే గేటు మూసివేత

కైకలూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): పామర్రు-దిగమర్రు జాతీయ రహ దారిలో మండవల్లి మండలం భైరవపట్నం వద్ద ఎల్‌సి నెం. 72వ రైల్వే గేటు మరమ్మతుల కోసం నిలిపివేశారు. బుధవారం ఉదయం నుంచి ఈ నెల 30వ తేది వరకు 7 రోజుల పాటు గేటును మూసివేయడంతో వాహన దారులకు పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లేలా సూచనలు చేశారు. కైకలూరు ఏలూరురోడ్డు సెంటర్లో బారికేడ్లు అడ్డుగా పెట్టి వాహనదారులకు దారిమళ్లింపు మార్గాలను సూచించారు. కైకలూరు నుంచి ముదినేపల్లి గుండా గుడివాడ వెళ్లేవారు కైకలూరు మార్కెట్‌యార్డ్ నుంచి కోరుకొల్లు, సింగరాయపాలెం మీదుగా ముదినేపల్లి, గుడివాడ వెళ్లాలని సూచించారు. అలాగే ముదినేపల్లి, కైకలూరు వచ్చే ప్రజలు సింగరా యపాలెం, కోరుకొల్లు మీదుగా కైకలూరు చేరుకోవాలన్నారు.



మాధవ్‌ను కలసిన కోటప్రోలు

ముదినేపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను బుధవారం ఆ పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణారావు విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ సంస్థాగత ఎన్నికలపై చర్చించారు. గ్రామ స్థాయిలో కూడా త్వరలో పార్టీ కమిటీలను వేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని మాధవ్ సూచించినట్లు కృష్ణారావు తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న క్యాడెట్లు

ట్రిపుల్ ఐటీలో ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన ర్యాలీ

నూజివీడు టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శాక్ బిల్డింగ్ నుంచి మెయిన్‌గేటు వరకు ఈ ర్యాలీ నిర్వహించగా, ఎన్ఎస్ఎస్‌కు చెందిన పది యూనిట్ల నుంచి వెయ్యి మంది క్యాడెట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఎస్.అమరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంలోనూ, నాయకత్వ లక్షణాల పెంపులోనూ ఎన్‌సీసీ పాత్ర ప్రధానమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు బి.లక్ష్మణరావు, యు.పావని, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యమని అందరూ గుర్తించాలి

చాట్రాయి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యమే మహాభాగ్యమని అంతా గుర్తించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. బూరుగుగూడెం సచివాలయంలో బుధవారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. 83 మంది మహిళలు, 55 మంది పురుషులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార స్టాల్ ఏర్పాటు చేసి సమతుల ఆహారంపై అవగాహన కల్పించారు. ఎంపీపీ లంకా నిర్మల, పీఏసీఎస్ అధ్యక్షుడు వెల్లంకి రాంబాబు, కూటమి నాయకులు సూర్యనారాయణ, శేఖర్, శ్రీకర్, నాగేశ్వరరావు, శ్రీమన్నారాయణ, వెంకటేశ్వరరావు, శర్మ, జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్: నూజివీడు మండలం ఎంఎన్ పాలెంలో మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా 126 మందికి డా. పి.శ్రీనివాస్ గౌతమ్, డా. ఎం.శ్రీనివాస్ క్యాన్సర్‌స్క్రీనింగ్, గర్భనిర్ధారణ తదితర వైద్య పరీక్షలను నిర్వహించి, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జి.ఎస్.ఎన్ ఫౌండేషన్ ఛైర్మన్ గోగినేని వెంకట శశిరేఖ సౌజన్యంతో రోగులకు పండ్లు వితరణగా అందించారు. టీడీపీ నాయకులు వై.సత్యనారాయణ చౌదరి, పీఏసీఎస్ ఛైర్మన్ వై.సుజనా చౌదరి, బీజేపీ నాయకుడు గొల్లపల్లి మాజీ సర్పంచ్ గోగినేని శ్రీనివాసకుమార్ అప్పారావు, ప్రతిపాదిత నూజివీడు ఏఎంసీ ఛైర్మన్ కుంపటి అరుణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ అడవి కృష్ణ

పేదరికం లేని సమాజమే పీ-4 లక్ష్యం

కైకలూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలకు ఆర్థికంగా చేయుతనివ్వాలని ప్రభుత్వం పీ-4 కార్యక్రమం తీసుకువచ్చిందని ఎంపీపీ అడవి కృష్ణ అన్నారు. బుధవారం కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో పీ-4పై శిక్షణా తరగతులను నిర్వహించారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలను దత్తత తీసుకుని వారి కుటుంబాలను విద్య, వ్యాపా రాలకు సహకరించి వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పీ-4 పథకాన్ని అమలు చేయాల్సిన తీరును ప్రత్యేక అధికారి ఎం. స్వరూప్ వివరించారు. ఎంపీడీవో వై రామకృష్ణ, ఏవో కె. బాలశంకరరావు, మండలంలోని సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

చాట్రాయి: పేదరికం లేని సమాజమే పీ-4 లక్ష్యమని ఈవోపీఆర్డీ విజయలక్ష్మి అన్నారు. చాట్రాయి మండల పరిషత్ సమావేశంలో బుధవారం పీ-4లో బాగంగా బంగారు కుటుంబాల అవసరాల గుర్తింపుపై సచివాలయ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగికి 20 నుండి 30 బంగారు కుటుంబాలు కేటాయించటం జరిగిందని, బంగారు కుటుంబాల వద్దకు వెళ్ళి వారి స్థితిగతులను పరిశీలించి, పేదరికం నుంచి బయటపడటానికి అవసరాలను గుర్తించి నమోదు చెయ్యాలని కోరారు. తరువాత బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటాని ముందుకు వచ్చే మార్గదర్శుల ఎంపిక జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శి నాగరాజు, అన్ని సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.


మండవల్లి శివాలయంలో..


చాట్రాయిలో అన్నపూర్ణాదేవి అలంకరణ


శ్రీశ్యామలాంబ ఆలయం వద్ద మహిళల పారాయణం

మాతా అన్నపూర్ణేశ్వరి..

కైకలూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): శ్రీశ్యామలాంబ అమ్మవారి శ్రీచండీమహాయాగసహిత శరన్నవరాత్రి మహోత్సవాల్లో బుధవారం అమ్మవారు కాశీ అన్నపూర్ణగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి భక్తులు పెద్దఎత్తున క్యూలైన్లో నిలబడి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పుష్పాలంకరణ నర్సిపల్లి అప్పారావు, మల్లీశ్వరి దంపతులు చేశారు. భక్తులకు ఉచిత ప్రసాదాన్ని దాతలు నర్సిపల్లి అప్పారావు, గాదంశెట్టి మోహన్, కాజా శ్రీహరి, శ్రీరంగ నాయకమ్మ, రత్నాకుల భోగేశ్వరరావు అందజేశారు. ఉభయదాతల పూజల్లో 26 మంది దంపతులు, చండీహోమం పూజల్లో 10 మంది దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఉభయదాతల పూజల్లో పాల్గొన్న దంపతులకు ఆలయ అధికారులు, ఉత్సవకమిటీ సభ్యులు శేషవస్త్రాలతో సత్కరించారు. సాయంత్రం కట్టా లక్ష్మీరత్నకుమారి ఆధ్వర్యంలో గీతాపారాయణం, శ్రీవల్లీ శిష్యబృందం కూచిపూడి, భరతనాట్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో వీఎన్‌కె శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లును పర్యవేక్షించారు. గురువారం శ్రీశ్యామలాంబ అమ్మవారు ధాన్యలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనిమవనున్నారు.

కొల్లేటికోటలో...

కొల్లేటికోట శ్రీపెద్దింటి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ఆవరణపూజ, లలితా సహస్ర నామ కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. ఉభయదాతలు భీమవరానికి చెందిన గొట్టుముక్కల వెంకటసత్యనారాయణ, సుబ్బలక్ష్మీ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఆలయ అధికారి కూచిపూడి శ్రీనివాసు ఏర్పాట్లు నిర్వహించారు.

ముదినేపల్లి: పెయ్యేరు ఏరియాలోని కనకదుర్గా నగర్‌లో దుర్గమ్మవారు అన్నపూర్ణగా భక్తులకు దర్శనమిచ్చారు. మారగాని పూర్ణానంద్ దంపతులు ఉభయ దాతలుగా పూజలు జరిపారు. దేవపూడిలోని శ్రీ విజయదుర్గాదేవి సమేత శ్రీ హిమగిరి రామ లింగేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా, హైదరాబాదుకు చెందిన అళ్ల హనుమ సుధాకర్ దంపతులు పూజలు నిర్వహించారు.

ముసునూరు: బలివే శ్రీ రాజరాజేశ్వరిదేవి అమ్మవారు శరన్నవరాత్రుల్లో మూడవ రోజు బుధవారం శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని సాముహిక కుంకుమ పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఈవో సీతారామయ్య పర్యవేక్షించారు. అలాగే ముసునూరులో కేశవరావు ఇంటి ప్రాంగణంలో కనకదుర్గమ్మ అమ్మవారిని అన్నపూర్ణా దేవిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. మిగిలిన గ్రామాల్లో ఆలయాలు, మండపాల్లో అమ్మవారి శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి.

నూజివీడు టౌన్: మాతా అన్నపూర్ణేశ్వరి అనే నినాదాలతో అమ్మవారి ఆలయాలు మార్మోగాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధ నూజివీడు కోటమహిషాసుర మర్దిని అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు సతీష్ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా, బుధవారం అమ్మవారిని మంత్రి కొలుసు పార్థసారథి తనయుడు, టీడీపీ యువ నాయకుడు నితిన్‌కృష్ణ, నూజివీడు మున్సిపల్ ఛైర్మన్ రామిశెట్టి త్రివేణిదుర్గ, మురళీకృష్ణ ,మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ, నూజివీడు పట్టణ టీడీపీ అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీష్ తదితరులు దర్శించుకున్నారు. నూజివీడు దేవదాయ ధర్మదాయశాఖ ఏవో అలివేణిశ్రీ పర్యవేక్షించారు.

చాట్రాయి: చాట్రాయి కొత్తపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన దుర్గమ్మ అన్నపూర్ణగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆరుగొలనుపేట శ్రీలక్ష్మమ్మ, అంకమ్మ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ విగ్రహానికి మండల టీడీపీ అధ్యక్షుడు ఇజ్జిగాని వెంకటేశ్వరరావు దంపతులు పూజలు చేశారు.

ఆగిరిపల్లి: ఆగిరిపల్లిలోని రుద్రభూమి వద్ద కొలువై ఉన్న దుర్గమ్మ వారికి ఆలయ అర్చకులు కుంకు మార్చన, చండీహోమం నిర్వహించారు. మండలంలోని ఈదులగూడెం, వట్టిగుడిపాడు, సర్నాల గొల్లగూడెం, రేణుక క్షేత్రంలో దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

కాల్వలోకి మరుగుదొడ్ల వ్యర్థాలు వదిలితే కఠిన చర్యలు

కలిదిండి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): గుర్వాయి పాలెం - పెదలంక పంట కాల్వల్లోకి మరుగుదొడ్ల వ్యర్థాలు వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఆర్.ఫణీంద్ర హెచ్చరించారు. ఆంధ్రజ్యోతిలో బుధవారం 'మరుగుదొడ్ల వ్యర్థాలు కాల్వలోకే' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వ హించారు. కొత్తూరు, సంతోషపురం, భాస్కరరావుపేట, మూల్లంక, పెదలంక గ్రామాల్లో కాల్వ వెంబడి మార్జిన్ ఆక్రమించిన మరుగుదొడ్లను, గేదెల పాకలను, పేడ కుప్పలు, చెత్తాచెదారం తొల గించటానికి చర్యలు చేపట్టాలన్నారు. చేపలు, రొయ్యల చెరువుల్లో కలుషితమైన నీరును కాల్వలోకి వదులు తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. కాల్వ మార్జిన్‌లో అక్రమ కట్టడాల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈఈ ఫణికుమార్ తెలిపారు.

విద్యుత్ రాయితీకి అప్సడా అనుమతి పొందాలి

కలిదిండి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): చేపలు, రొయ్యల చెరువులకు విద్యుత్ రాయితీ వర్తించాలంటే ఆక్వా కల్చర్ అభివృద్ధి అథారిటీ చట్టం 2020 (అప్సడా) నందు ఆక్వా రైతులు పర్మిషన్ తీసుకోవాలని మండల మత్స్యశాఖాధికారి రవికుమార్ అన్నారు. బుధవారం పెదపుట్లపూడిలో ఆక్వా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులకు పర్మిషన్ అక్టోబరు 10 లోగా పొందాలన్నారు. రైతు ఆధార్ జిరాక్స్, పట్టాదారు పాస్ పుస్తకం, నీటి పన్ను రశీదు, రూ.20 ఈ స్టాంపు, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నెంబర్‌తో సచివాలయాల్లో ఆన్‌లైన్ చేయించుకోవాల న్నారు.

మాతృ వందన యోజనపై శిక్షణ

చాట్రాయి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): చాట్రాయి వెలుగు కార్యాలయంలో బుధవారం ప్రధాన మంత్రి మాతృవందన యోజనపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ నిర్వహించారు. నూజివీడు ఐసీడీఎస్ సీడీపీవో విజయకుమారి మాట్లాడుతూ ఈ పథకం కింద అర్హులైన గర్భవతులను గుర్తించి రిజిస్ట్రేషన్ చెయ్యాలని అన్నారు. నమోదైన వారికి మొదటిసారి ఏ బిడ్డ పుట్టినా రూ. 5 వేలు రెండు వాయిదాల్లో తల్లి బ్యాంకు ఖాతాకు జమ అవుతాయన్నారు. రెండో కాన్పులో ఆడపిల్ల జన్మిస్తేనే రూ. 6 వేలు జమ అవుతాయని వివరించారు. సూపర్‌వైజర్ గాయత్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంవీఐ నాగమురళి మృతి



నూజివీడు టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నూజివీడు ఎం.వి.ఐ నాగమురళీ కృష్ణ (58) బుధ వారం అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. మచిలీపట్నంలోని తన స్వగృహంలో మంగళవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురవడంతో కుటుంబీకులు ఆయనను విజయవాడ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. సౌమ్యుడిగా పేరుతెచ్చుకున్న ఆయన మృతిపై నూజివీడు పట్టణానికి చెందిన పలువురు ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగమురళికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

పాడి రైతు కుటుంబానికి రూ. 50 వేలు అందజేత

చాట్రాయి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిత్తపూరు కమ్మటూరు పాల సహకార సంఘానికి పాలు పోస్తున్న దన్నమనేని మురళీమోహనరావు ఇటీవల మృతి చెందారు. కృష్ణామిల్క్ యూనియన్ క్షీర బంధు పథకం కింద రూ. 50 వేల చెక్కును బుధ వారం క్లస్టర్ మేనేజర్ దిలీప్‌కుమార్, సంఘాధ్యక్షుడు పొన్నగంటి శ్రీనివాసరావు, ఏఎంపీవో అనుదీప్ మృతుడి భార్య సుజాతకు అందజేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు దామెర చిట్టిబాబు, సూపర్‌వైజర్ శివ నాగేశ్వరరావు, వేతన కార్యదర్శి నరేంద్రకుమార్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

ఏలూరు క్రైం, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఇంటి నిర్మాణం కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నూజివీడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన కె.రాజశేఖర్(35) ఇంటి నిర్మాణం కోసం ఐదున్నర లక్షల రూపాయలు అప్పు చేశాడు. అది తీర్చే మార్గం కానరాక ఈనెల 23న పురుగుల మందు తాగాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధ వారం మృతి చెందాడు. ఈ ఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎమ్మెల్సీగా నమోదు చేసి ఆసుపత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

కన్ను నొప్పి భరించలేక వృద్ధుడు..

ముదినేపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ చేయించుకున్న కన్ను నొప్పి, ఒళ్లంతామంట భరించలేని ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన ముదినేపల్లి మండలం శ్రీహరిపురం శివారు అయినంపూడి గ్రామంలో జరిగింది. ఆ గ్రామానికి చెందిన మర్రివాడ కాశిరెడ్డి (70)కి నెల రోజుల క్రితం కుటుంబసభ్యులు కంటి ఆపరేషన్ చేయించారు. అప్పటి నుంచి కన్ను నొప్పిగా ఉండి శరీరమంతా మంటగా ఉంటున్నదని, నేను ఇలా అయితే బ్రతకలేను అంటూ బాధపడుతూ కుటుంబసభ్యులకు ఆ వృద్ధుడు గత కొన్ని రోజులుగా చెబుతున్నాడు. ఈ పరిస్థితుల్లో మంగళవారం సాయంత్రం వృద్ధుడు కాశిరెడ్డి ఇంటి నుంచి బయటికి వెళ్లి రాత్రయినా తిరిగి రాకపోవటంతో అతని కుమారుడు సుధీర్ తండ్రి కోసం వెతుకుతుండగా, సమీపంలోని పంట బోదె గట్టుపై పడి ఉండటం గుర్తించారు. కాశిరెడ్డి నోటి వెంట నురుగలు కక్కుతుండగా, అతడు పురుగుల మందు తాగినట్లు తెలుసుకుని వెంటనే గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా, చికిత్స చేసినా ఫలితం లేక మంగళవారం రాత్రి మరణించారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ వీరభద్రరావు దర్యాప్తు చేస్తున్నారు.